కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక : 02 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం ఏప్రిల్ 15, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

- వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు
- ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది
- మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్14(తెలుగు వెలుగు):** సామాజిక న్యాయం కోసం అందరికీ సమాన అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో డా.బీఆర్ అంబేద్కర్ జయంతి నాడు ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గెజిట్ నోటిఫికేషన్‌ను వివరాలు 2లో

## ధరణి స్థానంలో భూభారతి



- ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు
- జూన్ 2 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి
- సాంకేతిక సమస్యలు రాకుండా అధ్యయనం
- కొత్త పోర్టల్ ప్రారంభించిన సిఎం రేవంత్
- ధరణి ఓ పీడకల లాంటిదని సిఎం విమర్శలు

**హైదరాబాద్,14(తెలుగు వెలుగు):** ధరణికి చెల్లుచీటీ పలికిన ప్రభుత్వం భూభారతి తసుకొచ్చింది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శిల్పకళా వేదికగా సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభ మైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు వివరాలు 2లో



## పర్యావరణ ధ్వంసంలో కాం గ్రెస్ బిజీ

- మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు
- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

**చండీఘడ్,ఏప్రిల్14(తెలుగు వెలుగు):** అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని వివరాలు 2లో




## తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

- వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి
- కడప జిల్లాలో ముగ్గురు.. జనగామ జిల్లాలో ముగ్గురు దుర్మరణం

**జనగామ/కడప,ఏప్రిల్14(తెలుగు వెలుగు):** తెలుగు రాష్ట్రాల్లో రోడ్లు రక్తమోడాయి. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఒంటిమిట్ట నడింపల్లి వద్ద జీపు అతివేగంగా వచ్చి.. ఆర్టీసీ బస్సుతో పాటు పోలీస్ వాహనాన్ని ఢ కోట్టింది. ప్రమాదంలో జీపులో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఘటన స్థలంలోనే మృతి వివరాలు 2లో



## దొరలకు,భూస్వాములకు అనుకూలంగా ధరణి

- అందుకే దానిని బంగాళాఖాతంలో విసరేసాం
- ఇచ్చిన హామీ మేరకు భూభారతి పోర్టల్ తెచ్చాం
- అన్ని రాష్ట్రాల్లో చట్టాలను అధ్యయనం చేసి రూపొందించాం
- రెవెన్యూశృఖ మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్14(తెలుగు వెలుగు):** గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు. 'భూ భారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని ఆరోపించారు. ధరణి ఆరాచకాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. ఇచ్చిన వాగ్దానం వివరాలు 2లో

## పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

- ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష
- అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం
- దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్



**హైదరాబాద్,ఏప్రిల్14(తెలుగు వెలుగు):** కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని వివరాలు 2లో

## కంచె గచ్చిబౌలి భూముల వివాదం

- సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు



**న్యూఢిల్లీ,14(తెలుగు వెలుగు):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలుచేశారు.ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూము లేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ–, మరికొన్ని ఇనిస్టిట్యూ ట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు– మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదా స్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు వివరాలు 2లో

## తెలంగాణలో ఇది చారిత్రాత్మకరోజు

- భూభారతి ప్రారంభంపై డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,ఏప్రిల్14(తెలుగు వెలుగు):** అంబేడ్కర్ జయంతి ఏప్రిల్ 14 తెలంగాణకు చారిత్రాత్మకమైన రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భూభారతి పోర్టల్ ప్రారంభోత్సవంలో మాట్లాడిన భట్టి.. బాబా సాహెబ్ ఆలోచనలకు అనుగుణంగా భూభారతి తెచ్చామన్నారు. సామాన్య రైతులకు అర్థమయ్యేలా భూభారతి తీసుకొచ్చామన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ 24 లక్షల ఎకరాల హక్కులను కాలరాసిందని ఆరోపించారు భట్టి. ధరణి రైతుల పాలిటి శాపంగా మారింది. రైతుల ఆత్మగౌరవాన్ని ధరణితో తాకట్టు– పెట్టారు. ధరణి సమస్యలను ప్రస్తావించినా గత ప్రభుత్వం పట్టించుకోలె. ధరణితో ఎంతో మంది రైతులు కన్నీళ్లు పెట్టారుధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఆనాడే చెప్పినం. వివరాలు 2లో

## అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

- పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్14(తెలుగు వెలుగు):** భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు.



ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేసింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి మంత్రివర్గ ఉపసంఘం జీవో తొలి కాపీని అందజేసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, పోరిక బలరాం నాయక్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

(మొదటి పేజీ తరువాయి)

చెందారు. మూడు వాహనాలు ఢీ కొని ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి వైపు నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన స్కార్పియో వాహనం.. ఆర్టీసీ బస్సు, పోలీసు రక్షక వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో స్కార్పియోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులను నంద్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వారిగా గుర్తించారు. పోలీసు వాహనంలో ఉన్న కానిస్టేబుల్ రఘునాథరెడ్డితోపాటు– డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని కడప రిమ్స్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. స్కార్పియో వాహనం నుజ్జునుజ్జయింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఒంటిమిట్ట, రాజంపేటకు చెందిన పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే తెలంగాణలోని జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు–చేసుకుంది. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ శివారు జాతీయ రహదారిపై లారీని వెనక నుంచి కారు ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ప్రమాద స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. హనుమకొండ నుంచి హైదరాబాద్ కియా కారు వెళుతున్నట్లు– పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు

## ప్రజావాణి సమస్యలు సత్వర పరిష్కారం

### - అధికారులకు సూచించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్14(తెలుగు వెలుగు):** ప్రజావాణి పై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 117 సార్లు ప్రజావాణి నిర్వహించామని అధికారులు తెలిపారు. ప్రజావాణిలో 54,619 అర్జీలు ప్రజలు నమోదు చేసుకున్నారు. వీటిలో 68.4శాతం (37384) అర్జీలు పరిష్కారమయ్యాయి. ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు మరింత పారదర్శకమైన విధానాలు అమలు చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్ ను తనకు అందించాలని సీఎం కోరారు. లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు–చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీల వివరాలతో పాటు–.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల సమాచారాన్ని ఆన్ లైన్ లో ఉంచాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## తెలంగాణలో ఇది చారిత్రాత్మకరోజు

(మొదటి పేజీ తరువాయి)

భూమి అంటే నమ్మకం, ఆత్మ గౌరవం. ప్రజలకు పనికొచ్చే చట్టం తెస్తామన్నాం..చెప్పినట్టు– చేశాం. హక్కులు కోల్పోయిన రైతులకు హక్కులు కల్పించేందుకు భూ భారతి తెచ్చాం. భూ భారతిని ప్రజలకు అంకితం చేస్తున్నం. పదేళ్లలో అసైన్ మెంట్ కమిటీలు లేవు. అసైన్ మెంట్ కమిటీ–ని పునురుద్ధరిస్తాం. ఏళ్లుగా సాగు చేసుకుంటు–న్న వారికి పట్టాలిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం అని ప్రజలు నమ్ముతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం చట్టాలు తెస్తుంది కానీ పాలకుల కోసం కాదు. గత సర్కార్ హయాంలో తహసీల్దార్ పై పెట్రోల్ పోసి రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. భూమికి, రైతులకు విడదీయలేని బంధం ఉంది ఆ బంధం అలాగే ఉంచాలి.మొదటి సారి రైతులకు పట్టాలిచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని భట్టి అన్నారు.

## రౌడీషీటర్ దారుణ హత్య

**హైదరాబాద్,14(తెలుగు వెలుగు):**హైదరాబాద్ పాతబస్తీలో ఓ రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతడిని నడిరోడ్డుపై కత్తులతో పొడిచి హత్యచేశారు. ఫలక్‌నుమా రౌడీ షీటర్ మసీయుద్దీన్‌ను గుర్తు తెలియని వ్యక్తి హత్యచేశారు. ఆదివారం రాత్రి రెయిన్ బజార్‌లో అతనిపై కత్తులతో దాడిచేసి చంపేశారు. అయితే పాత కక్షల కారణంగా అతడి ప్రత్యర్థులే యుద్దీన్‌ను హత్యచేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కాగా, మసీయుద్దీన్‌కు మూడు రోజుల క్రితమే పెండ్లి అయినట్టు తెలుస్తున్నది.




## పర్యావరణ ధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

(మొదటి పేజీ తరువాయి)

స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం–2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు– వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ధరణి స్థానంలో భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించి, తగిన మార్పులు చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఈ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు ఆధునీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి ,మేయర్ గద్వాల విజయలక్ష్మీ పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాతుతూ.. ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన వివరాలను రెవిన్యూ సిబ్బందే కాపాడారు.. కానీ గత బీఆర్ఎస్ పాలకులకు ధరణి వచ్చాకే రెవిన్యూ సిబ్బంది దొంగలుగా కనిపించారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపి వేలాది ఎకరాలను కొల్లగొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూచట్టాలను ఉన్నఫళంగా తొలగించి.. ధరణి పోర్టల్ తీసుకొచ్చారని.. ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి అన్ని వివరాలను పొందుపరిచిందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 100 ఏళ్లు భూముల కోసమే పోరాటం జరిగిందని.. నిజాంకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు. పాదయాత్ర సమయంలో రాష్ట్రంలోని భూసమస్యలు తెలుసుకున్నానని.. అప్పుడే ధరణి స్థానంలో కొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వచ్చాక ధరణిని బంగళాఖాతంలో వేస్తామని అనాడే చెప్పాం.. చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను తీసేసి దాని స్థానంలో భూభారతి తీసుకొచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో భూచట్టాలను పరిశీలించాకే భూభారతి చట్టం రూపొందించామని తెలిపారు. అన్ని వర్గాల నుంచి సలహాలు తీసుకున్నాకే దీనిని ప్రారంభించామన్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా 4 మండలాలను తీసుకున్నామన్నారు. ప్రతీ గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే రెవెన్యూ సిబ్బంది ముఖ్యం. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం 100 శాతం నమ్ముతుందని పేర్కొన్నారు. తాము చేసే తప్పులకు రెవెన్యూ సిబ్బందిని బలి చేసే సంస్కృతికి మేం వ్యతిరేకమని స్పష్టం చేశారు. గత సీఎం కేసీఆర్ రెవెన్యూ శాఖను ఎలా దూషించారో చూశాం. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. కానీ రెవెన్యూ సిబ్బంది ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవమని అన్నారు. 69 లక్షల మందికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ రెండు కళ్లలాంటివన్నారు. మనుషులకు ఆధార్ మాదిరిగా భూములకు భూధార్ అని అన్నారు. భూమి హద్దులు నిర్ణయించేంది రెవెన్యూ సిబ్బందేనని.. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రెవెన్యూ సిబ్బంది చూసుకోవాలని సూచించారు. రైతులు పిలిచి భోజనం పెట్టి మాట్లాడేలా రెవెన్యూ సిబ్బంది తీరు ఉండాలని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ప్రతి మండలంలో పర్యటించాల్సిదేనన్నారు. ఇకపోతే ప్రయోగాత్మకంగా 3 మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగు మార్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఎప్పటికప్పుడు పోర్టల్‌ను అప్‌డేట్ చేయనున్నారు. 566 రైతువేదికలలో భూ భారతి పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ చేశారు. భూ భారతి అమలుకు పైలట్ ప్రాజెక్ట్ గా నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇన్నాళ్లు ధరణి పోర్టల్‌లో జరిగిన వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు.. ఇకపై భూభారతి పోర్టల్‌లోనే జరగనున్నాయి. గతంలో ధరణి తీసుకొచ్చిన సమయంలో భూముల లావాదేవీలకు కొన్నిరోజుల పాటు ఆటంకం ఏర్పడగా, ఈసారి అలాంటి ఇబ్బందులేవీ లేకుండా ప్లాన్ చేశారు. ధరణిలో ఎలాంటి సేవలు అందాయో, ఇప్పుడు అవన్నీ భూభారతిలోనూ యథావిధిగా అందనున్నాయి. భూములకు సంబంధించి తాజా సమాచారం అలాగే ఉండనుంది. ఎలాంటి మార్పులు ఉండవు. అయితే రైతులకు అర్థమయ్యేలా ఇంతకుముందు ఉన్న 33 మాడ్యుల్స్‌ను ఆరుకు కుదించారు. యూజర్ ఫ్రెండ్లీగా వెబ్ పోర్టల్‌ను తీసుకురావడమే కాకుండా ఇతర టెక్నికల్ సమస్యలను తొలగించారు. భూభారతి చట్టాన్ని పోయినేడాది డిసెంబర్‌లో ప్రభుత్వం తీసుకొచ్చింది. దీన్ని అమలు చేసేందుకు అవసరమైన గైడ్‌లైన్స్ రెడీ చేసి, ఏప్రిల్ 14 నుంచి దశలవారీగా అమలు÷–లోకి తీసుకుని వచ్చింది. చట్టంలోని అన్ని అంశాలను ఒకేసారి అమలు చేస్తే మళ్లీ సమస్యలు వచ్చే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వం.. ఒక్కొక్కటిగా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ చట్టంలో మొత్తం 23 అంశాలు ఉన్నాయి. ప్రతి సెక్షన్ అత్యంత కీలకంగా ఉంది. ప్రతిదీ వెబ్ పోర్టల్‌కు లింక్ చేయాల్సి ఉంటుంది. దీంతో ముందుగా సులువుగా ఉన్న వాటన్నింటినీ అమలు చేయనున్నారు. ఆ తర్వాత టెక్నాలజీని జోడించి, ఒక్కోదాన్ని అమలు చేసుకుంటూ వెళ్లనున్నారు. ఇప్పుడైతే రాష్ట్రవ్యాప్తంగా పోర్టల్ అందుబాటు–లోకి వస్తుంది. ఇకపై అందులోనే భూముల కొనుగోళ్లు, అమ్మకాలు జరుగుతాయి.. అయితే భూభారతి చట్టం అమలు, పోర్టల్ నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా? అనేది తెలుసుకునేందుకు మూడు మండలాల్లో అధ్యయనం చేయనున్నారు. ఇందుకోసం నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్ రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మండలాల్లో వంద శాతం భూసమస్యలను పరిష్కరించే విధంగా ముందుకెళ్తున్నది. ఇంతకుముందు ధరణిలా కాకుండా రైతులు తమ భూమి వివరాలను తేలిగ్గా తెలుసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించారు.

## పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేద్కర్

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతి థిగా హాజరైన కేటీ–ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు–కు అంబేద్కర్ ఆలోచ నలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు–కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు.అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు–గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యం÷–ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు– కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు.అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ.6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ.2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోడీకి నచ్చదు కానీ రూ.16.50 లక్షల కోట్లు– పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.

## దొరలకు,భూస్వాములకు అనుకూలంగా ధరణి

(మొదటి పేజీ తరువాయి)

మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తెచ్చాం. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని పక్కన పడేశాం. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశాం. వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి.. ఉత్తమ చట్టం రూపొందించాం. హరీశ్‌రావు వంటి నేతల సూచనలు కూడా స్వీకరించాం. ముసాయిదాను మేధావులు, రైతుల ముందు పెట్టామని పొంగులేటి తెలిపారు. దొరల కోసం నాడు కేసీఆర్ ధరణి తెచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ధరణితో సామాన్యులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఆనాటి దొరలు తెచ్చిన చట్టం వారి స్వార్థం కోసం తెచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్నం..వేశామన్నారు. ధరణితో కంటిమీద కుణుకులేకుండా చేశారన్నారు. కేసీఆర్ పేరుకు ధరణి చట్టం తెచ్చారు కానీ రూల్స్ లేవన్నారు. దొరకు తెల్లవారుజామున ఏ ఆలోచన వస్తే అదే రూల్ అని సెటైర్ వేశారు. వివీఆర్వో, వీఆర్ ఏలు చెప్పినట్టు– వినలేదని కేసీఆర్ అందరినీ తొలగించారు. భూభారతి చట్టంతో అధికారులు అహర్నిశలు కష్టపడ్డారు. కలెక్టర్ల దగ్గరున్న కొన్ని పవర్స్ ను కింది అధికారులకు ఇచ్చాం. పలు రాష్ట్రాల్లో ఉన్న భూచట్టాలను అధ్యయనం చేసి..చట్టాన్ని రూపొందించాం. 2020 చట్టం చేయకుముందు రైతులు సంతోషంగా ఉన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న రైతుల కోసం కష్టపడ్డాం. నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేస్తున్నాం. ఏప్రిల్ 17 నుంచి రెవెన్యూ అధికారులే మీ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారు. మే మొదటి వారంలో ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా చేస్తాం. జూన్ 2 తర్వాత ప్రతి మండలానికి రెవెన్యూ అధికారులు మీ గ్రామాలకే వస్తారు. భూములున్న ఆసాములు,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ చట్టం రూపొందించే అవకాశం వచ్చినందుకు నా జన్మ ధన్యమైంది. అని పొంగులేటి అన్నారు.

## కంచె గచ్చిబౌలి భూముల వివాదం

(మొదటి పేజీ తరువాయి)

నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది. ఈ విషయం తెలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలకు దిగారు. వీరి ఆందోళన తీవ్ర తరం చేయడంతో.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సైతం వారికి మద్దతు ప్రకటించాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులతో పాటు– ప్రతిపక్షాలు ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లు–నరకవద్దంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇంకోవైపు ఈ భూములపై రేవంత్ రెడ్డి సర్కార్ ఓ లేఖ విడుదల చేసింది. 2003లో ఈ భూములను నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం ఐఎంజీ సంస్థకు విక్రయించిందని తెలిపింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసిందని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఈ భూములు ప్రభుత్వానికి కేటాయించడంతో.. అందుకు ప్రతిగా ప్రభుత్వం మరో చోట వందలాది ఎకరాలను సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిందని ఆ లేఖలో ప్రభుత్వం సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 15 ఏప్రిల్ 2025





## బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి

**జిన్నారం :** జిన్నారం మండల పరిధి లో గల నల్తూరు గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందిఅంబేద్కర్ సంగం అధ్యక్షులు సత్యనారాయణ, తాజా మాజీ సర్పంచ్ జనార్దన్, బి ఆర్ స్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, డప్పు నర్సింగ రావు, పద్మారావు, పర్వతాలు, భీమ్ రావు, కృష్ణ, బిక్షపతి,విశ్వనాథ్, రమేష్, హరీష్, శ్రీహరి, ప్రవీణ్, నర్సింగ రావు, జనార్దన్, బలి, చంద్రయ్య, రాములు, డప్పు సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**జిన్నారం :** జిన్నారం మండల కేంద్రంలో ఘనంగా బి ఆర్ స్ పార్టీ ఆద్వర్యంలో రాజ్యంగా నిర్మాత దలిత బాహుజన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి బి ఆర్ స్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాలైన లలిత బహుజన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన గొప్ప మేధావి దేశంలో కొత్త రాష్ట్రాలు ఏర్పడలని రాజ్యాంగంలో ఆర్టికల్ 3 చేర్చి ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగింది కావున తెలంగాణ ప్రజలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి ఎంతో రుణపడి ఉంటారని వెంకటేష్ గౌడ్ తెలిపారు. బిఆర్ స్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ సిహ్మారెడ్డి మంద రమేష్ శ్రీకాంత్ గౌడ్ తోట నర్సింగరావు బ్రహ్మందర్ గౌడ్ నీలం మోహన్ గోపి గౌడ్ అనిల్ రెడ్డి రాము నర్సింగరావ్ అనిల్ తౌర్రి వెంకటేష్ యాదయ్య పాల్గొన్నారు

## రామచంద్రపురంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**రామచంద్రపురం:** భారత రాజ్యాంగం నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ గాజుల బాబు చౌరస్తా మెయిన్ షాపింగ్ సెంటర్లో ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సెక్రెటరీ షేక్ అబ్దుల్ గని , కాంగ్రెస్ నాయకులు,వర్తక సంఘం సభ్యులు తదితరులు పాల్గొనిఅంబేద్కర్ జయంతినీ ఘననివాళి అర్పించడం జరిగింది.



# అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి స్ఫూర్తిదాయకం..

- ఆ మహనీయుడి ఆశయాలను నేటితరం కొనసాగించాలి...
- రాజ్యాంగ నిర్మాత కలలుగన్న సమ సమాజ స్థాపన దిశగా సిఎం రేవంత్ పాలన..
- నీలం మధు ముదిరాజ్..
- స్వగ్రామం చిట్కుల్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు..
- సంబరాల్లో పాల్గొని గ్రామస్థులతో కలిసి కేక్ కట్ చేసిన నీలం..





సమాజంలోని అట్టడుగు స్థాయి వారి సాధికారత కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషి మనందరికీ నేటికీ స్ఫూర్తిదాయకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తన స్వగ్రామం చిట్కుల్ లో మున్సిపల్ వార్డ్ ఆఫీస్ సమీపంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆ మహనీయుడి జయంతిని పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్, నాయకులు, గ్రామస్థులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు మరియు కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని అన్నారు. ప్రజలంతా మొదట విద్యావంతులైతేనే ఉన్నతమైన సమాజం ఏర్పడుతుందని నమ్మి ఆ దిశగా కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందరికీ దక్కేలా రాజ్యాంగ రూపకల్పన చేశారని తెలిపారు. ఆయన కల్పించిన హక్కుల తోనే నేడు మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామని స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కుల మత అసమానతలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలని అంబేద్కర్ కలలుగన్నారని నేడు ఆ కలలను నిజం చేసే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఆ మహనీయుడు ఇచ్చిన స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, సుంకరి రవీందర్,విష్ణువర్ధన్ రెడ్డి,పొట్టి నారాయణరెడ్డి, ఆంజనేయులు,వెంకటేష్, భుజంగం దుర్గయ్య, గోపాల్, చిన్న, అనిల్, రాజు, కృష్ణ, అనిల్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం: మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి







భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు అన్నారు. మున్సిపాలిటీలోని రెండో వార్డు బీసీ కాలనీలో నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ 134'వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి గారు మరియు స్థానికులతో కలిసి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి చంద్రారెడ్డి గారు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... నవయుగ వైతాళికుడు సామాజిక సమతా స్ఫూర్తి, సమున్నత విజ్ఞాన మూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని కీర్తించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ గారు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి గారు, రాజ్ గోపాల్ గారు, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు గారు, రవీందర్ రెడ్డి గారు, చక్రపాణి గారు, వెంకటయ్య గారు, మాజీ వార్డు మెంబెర్ భాస్కర్ గారు, తాహీర్ గారు, యువజన నాయకులు అబ్దుల్ బషీర్ గారు, సంజీవ్ గారు, నాగరాజు గారు, వెంకట్ గారు, బాలయ్య గారు, బీరప్ప గారు, నాని గారు, సందీప్ గారు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు

# జిన్నారం మండల కేంద్రంలో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**జిన్నారం:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిచిన జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు.. నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ రచయిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ గారి ఆశయాలని స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పాటిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు. కులమతలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యమై ప్రగతికి బాటలు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.మ్యాధరి శంకరయ్య యనగండ్ల నరేందర్ మాజీ mptc పుట్టి భాస్కర్ ఎర్రవలి ప్రవీణ్ విష్ణుమూర్తి తోట సంజీవ దుర్గేష్ సాయి రెడ్డి నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి







**గుమ్మడిదల:** గుమ్మడిదలలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పలువురు యువకులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసి మిగతా వారికి స్ఫూర్తినిచ్చారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం మన సమాజానికి వెలుగునిస్తుందన్నారు. సమానత్వం, సాంఘిక న్యాయం కోసం ఆయన పోరాటాన్ని ఈ తరం గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేశారు. ప్రజల్లో సామాజిక బాధ్యతాభావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పెద్ద సంఖ్యలో యువత హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# డా. బిఆర్ అంబేద్కర్‌కి బీజేపీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించి మొక్కలు నాటారు



డా. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బొల్లారం మున్సిపల్ బీజేపీ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించి, మొక్కలు నాటడం జరిగింది. బొల్లారం మున్సిపల్ (బీజేపీ కాలనీ )అంబేద్కర్ నగర్ కాలనిలోని అంబేద్కర్ విగ్రహనికి బొల్లారం బీజేపీ పార్టీ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆ మహనీయుడు జయంతి పురస్కరించుకొని మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్బంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ అక్షరమే ఆయన ఆయుధంఆత్మ విశ్వాసమే ఆయన ఇంధనందేశాభ్యుదయమే ఆయన జీవిత ధ్యేయంగా జీవించిన త్యాగశీ ప్రజల్లో సమతను, మమతను కాంక్షించి బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన దేశప్రజల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత, భారత దేశ భాగ్య విధాత, భారతరత్నడా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నమస్సులతో ప్రజలందరికి శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి,సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అఖిల్, ఎస్సి మోర్చా అధ్యక్షులు అరుణ్, గణేష్, అనిల్, సంజయ్, హేమంత్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**తెలుగు వెలుగు చేర్యాల ప్రతినిధి:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఈ రోజు చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల AMC వైస్ చైర్మెన్ కామిడి జీవన్ రెడ్డి సీనియర్ నాయకులు ఆడెపు చంద్రయ్య మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి,మంచాల చిరంజీవులు, మాజీ కౌన్సిలర్లు ఆడెపు నరేందర్ గుడ్ల సంజీవులు పచ్చిమడ్ల సతీష్, అంబాల నాగేశ్వర్ గౌడ్ మామిడాల నాగరాజు కర్క సంతోష్ రెడ్డి,వెలుగుల దుర్గయ్య పచ్చిమడ్ల వెంకటయ్య కాటం శ్రీనివాస్ నీలం సన్నీ చింతల మల్లేశం,అంబాల రాములు గౌడ్,పిల్లి విజయ్ వంగపల్లి శ్రీనివాస్, మల్లిగారి నర్సింలు,ఎర్రమైసగల్ల గణేష్, గద్దల మహేందర్,బుట్టి బిక్షపతి, ఎండీ మతీన్,బోదాసు నాగేంద్రబాబు,దూడం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న యువనేత ఏపీ మిథున్ రెడ్డి దంపతులు

- ఏపీ మిథున్ రెడ్డి సతీమణి రిషిక రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**మహబూబ్ నగర్ :** తిరుమల శ్రీవారు శ్రీ వేంకటేశ్వర స్వామిని మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఏపీ మిథున్ రెడ్డి, ఆయన సతీమణి రిషిక రెడ్డిలు దర్శించుకున్నారు. ఏపీ మిథున్ రెడ్డి సతీమణి రిషిక రెడ్డి జన్మదిన పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకున్నానంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా రిషిక రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వేదపండితులు ప్రత్యేక ఆశీర్వచనాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అనంతరం స్వామివారి సమక్షంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిథున్ రెడ్డి వెంట పలువురు హాజరయ్యారు..



# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్‌కి సరైన గౌరవం కల్పించింది బిజెపి మాత్రమే...





**తెలుగు వెలుగు ప్రతినిధి:**చేర్యాల కర్క తిరుపతి రెడ్డి బిజెపి చేర్యాల పట్టణ కన్వీనర్,కొట్టే చంద్రమౌళి కో కన్వీనర్ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ ఉత్సవాలుబిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ గారి సూచనల మేరకు చేర్యాల మున్సిపాలిటీ కేంద్రం లో అంబేద్కర్ ఉత్సవ కమిటీ పట్టణ కన్వీనర్ కర్క తిరుపతి రెడ్డి గారి అధ్యక్షతన అంబేద్కర్ గారి 134 వ జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి రాష్ట్ర నాయకులు అంబేద్కర్ ఉత్సవాల వివిధ మండలాల సమన్వయ కర్త అంకుగారి శశిధర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాటం సురేందర్,పార్టీ పట్టణ అధ్యక్షులు మన్నే సత్యవర్ధన్, రూరల్ మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు, ప్రధాన కార్యదర్శి థౌట బాలరాజు, మద్దూర్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి,సీనియర్ నాయకులు పుర్మ సంజీవరెడ్డి, పోతుగంటి రాందాస్, షాదుల్ల,కాశెట్టి పాండు, వినయ్, వడ్లకొండ వెంకటేశం, బిట్ల వెంకటేశం, బాబు పాల్గొని అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలల తో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లా డుతూ... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఒక యుగానికి ఆదర్శ పురుషుడు అని వారు లేకుంటే దేశ చరిత్ర మరొక రకంగా ఉండేది అని తెలియచేయడం జరిగింది. తన కడుపున పుట్టిన పిల్లలు ఆకలి బాధలతో చనిపోతున్న దేశం కోసం అణగారిన జాతుల కోసం ఎవరికి తల వంచకుండా పోరాటం చేసిన కారణజన్ముడు అంబేద్కర్ గారు అని తెలిపారు. అదేవిధంగా నాడు పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఒక ఎన్నికలో నాటి ప్రధాని కాంగ్రెస్ నాయకులు నెహ్రూ గారు, అంబేద్కర్ గారి పైన వారి మనిషిని పోటీకి దింపి కమ్యూనిస్ట్ లు, కాంగ్రెస్ నాయకులు కలిసి అంబేద్కర్ గారిని ఓడించిన విషయం చరిత్ర పుటల్లో సజీవంగా ఉంది అనే విషయం ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ గారిని ఎన్నో రకాల ఇబ్బందులకు గురిచేస్తే వారికి మద్దతుగా నిలిచి,వారిని రాజ్య సభకు పంపడం లో నాటి జనసంఘ్ కీలక పాత్రను గుర్తు చేశారు.అందరం కలిసి అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం కృషి చేయాలి అని తెలిపి రాజ్యాంగ పిటిక ను సామూహికంగా చదివి నారు.అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో బీజేపీ నాయకులు బాలనర్సయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. పార్టీ కార్యకర్తలు, అంబేద్కర్ గారి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "గావ్ ఛలో బస్తీ ఛలో " కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్న బీజేపీ నాయకులు

- కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి
- ఉచిత బియ్యం నరేంద్రమోదీ గారి పుణ్యం
- ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ నాయకులు
- అందే బాబయ్య" బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,షాద్ నగర్ నియోకవర్గ ఇన్చార్జి



బీజేపీ పార్టీ జాతీయ పార్టీ ఆదేశాల మేరకు కేంద్రప్రభుత్వ నిధులు సక్రమంగా అమలు అవుతున్నాయా లేదా అని, ఈ నెల 11"12"13 తేదీలలో కార్యకర్త నుండి కేంద్రమంత్రి వరకు ప్రతి గ్రామంలో పర్యటించాలని పిలుపునివ్వడంతో ఈ రోజు మొగిలిగిద్ద గ్రామంలో ఫరూఖ్ నగర్ బీజేపీ మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో పర్యటించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోకవర్గ ఇన్చార్జి శ్రీ అందే బాబయ్య గారు పాల్గొన్నారుమరియు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కాక్కునూరు వెంకటేష్ గుప్తా,బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్,ప్రశాంత్ ముదిరాజ్,జిల్లా గిరిజన మోర్చ నాయకులు వినోద్, తదితరులు పాల్గొన్నారుఅందే బాబయ్య " ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న సంక్షేమ పథకాలు కానీ అభివృద్ధి కార్యక్రమాలు కానీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ గారు నిధుల ద్వారానే జరుగుతున్నాయనికేంద్రప్రభుత్వ నిధులు సక్రమంగా అమలు జరుగుతున్నాయా అని పర్యవేక్షణ లో బాగంగా బీజేపీ పార్టీ ,గావ్ ఛలో"బస్తీ ఛలో,కార్యక్రమం తీసుకుందని తెలిపారు కావున ఈ రోజు మొగిలిగిద్ద గ్రామంలో బీజేపీ నాయకులతో పర్యటించడం జరిగిందనిగ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు,రేషన్ షాపులు,బ్యాంకు,చెరువు,గ్రామ పంచాయితీ కార్యాలయం,ముద్రయోజన లబ్ధిదారులను,కేంద్ర ప్రభుత్వ నిధుల లబ్ధిదారులను,కిసాన్ సమ్మన్ కింద లబ్దిపొందుతున్న రైతులను, పేద బడుగు బలహీన వర్గాలకు,విద్యార్థులకు,రైతులకు,స్వయం ఉపాధి యువకులకు,మహిళలకు శ్రీ నరేంద్రమోదీ గారు చేస్తున్న మంచి మనుల గురించి వివరించడం జరిగిందనీ తెలిపారుఈ కార్యక్రమంలో సార అంజయ్య గౌడ్ పిల్లి బాబు మల్లెల ఆనంద్ అంబటి శివకుమార్ మహేష్ మింత్రీ రవి పండుగ శ్రీకాంత్ వినోద్ జవాజి శివ ఎస్ రామకృష్ణ పి పవన్ కళ్యాణ్ ప్రశాంత్,సుమన్ పోగుల వెంకటేష్, సదానంద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు..

# గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, ఆర్థిక వేత్త, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



భారతదేశ గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతజ్ఞుడు, ఆర్థిక వేత, భారత రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారతదేశపు తొలి చట్ట మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన జీవన విధానం నేటితరం నాయకులకు ఆదర్శనీయమని మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. మధ్యప్రదేశ్ లోని మౌ అనే గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి దేశ రాజ్యాంగాన్ని లిఖించే స్థాయికి ఎదిగారని చెప్పారు. శిక్షణ పొందండి- సంఘటితం కండి, మనమందరం సమానమే- సమాన హక్కులు ఉండాలి అనే నినాదాలతో దళిత బహుజన జాతిని జాగృతం చేసి, అన్ని రంగాలలో రాణించే విధంగా చైతన్య పరిచ్చారని అభిప్రాయపడ్డారు. ఆయన రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అయిందని, రాజ్యాంగ ఫలాలను దళిత బహుజనులు అనుభవించినప్పుడే ఆయన ఆశయ సాధనకు నిజమైన ఫలితం దక్కుతుందని అన్నారు. ఆయన అనుసరించిన విధానం, ఎదిగిన తీరు మనందరికీ ఆదర్శనీయమని, అన్ని వర్గాల ప్రజలు ఆయన సూచించిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- వేపకుచ్చ తండాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు
- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి రాథోడ్ ఆకాష్ నాయక్
- నివాళులర్పించిన విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ నాయకులు



భారతదేశ గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతజ్ఞుడు, ఆర్థిక వేత, భారత రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారతదేశపు తొలి చట్ట మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన జీవన విధానం నేటితరం నాయకులకు ఆదర్శనీయమని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి రాథోడ్ ఆకాష్ నాయక్ అన్నారు.జిల్లేడ్ చౌదరిగూడ మండలం చింతకుంట గ్రామపంచాయతీ వేపకుచ్చతాండాలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా పురస్కరించుకొని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్)ఆధ్వర్యంలో చింతకుంట తాండా గ్రామపంచాయతీ వేపకుచ్చ తండాలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. మధ్యప్రదేశ్ లోని మౌ అనే గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి దేశ రాజ్యాంగాన్ని లిఖించే స్థాయికి ఎదిగారని చెప్పారు.శిక్షణ పొందండి- సంఘటితం కండి, మనమందరం సమానమే- సమాన హక్కులు ఉండాలి అనే నినాదాలతో దళిత బహుజన జాతిని జాగృతం చేసి, అన్ని రంగాలలో రాణించే విధంగా చైతన్య పరిచారని అభిప్రాయపడ్డారు. ఆయన రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అయిందని, రాజ్యాంగ ఫలాలను దళిత బహుజనులు అనుభవించినప్పుడే ఆయన ఆశయ సాధనకు నిజమైన ఫలితం దక్కుతుందని అన్నారు. ఆయన అనుసరించిన విధానం, ఎదిగిన తీరు మనందరికీ ఆదర్శనీయమని, అన్ని వర్గాల ప్రజలు ఆయన సూచించిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంతోష్ నాయక్, శ్రీను నాయక్, రాహుల్, అర్పిత, నికిత, సరోజ, మంజుల, ఆరోయి, తదితరులు విద్యార్థి విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత ఆచరణలో పెడితే, ప్రతి మానవుడు మహనీయుడే: మాజీ కేంద్రమంత్రి సర్వే



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని వై జంక్షన్ వద్ద దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన నివాళి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత ఆచరణలో పెడితే, ప్రతి మానవుడు మహనీయుడిగా ఎదగవచ్చన్నారు. న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయవేత్త, సంఘ సంస్కర్తగా, భారత రాజ్యాంగ శిల్పిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్‌కు జయంతి సందర్భంగా మనం చేసే నివాళి అంటే ఆయన కలలను నెరవేర్చే సంకల్పం తీసుకోవడమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవరావు, కార్పొరేటర్ అభ్యర్థి విట్టల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఏఎంసీ సభ్యుడు ఫణీంద్ర కుమార్, రాజశేఖర్ రెడ్డి, అంబేద్కర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చందానగర్ నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపిన గుర్ల తిరుమలేష్

**చందానగర్ :** చందానగర్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించినటువంటి సుంకరి విజయ్ గారిని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్.లక్ష్మీనారాయణ. నరేందర్ గౌడ్‌లు పాల్గొన్నారు



దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను...... షేక్ అస్లాం ఇంచార్జి భీమ్ ఆర్మీ అజాద్ సమాజ్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం

## ఎల్లమ్మబండలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...

**- నివాళులర్పించిన బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఎల్లమ్మ బండ మహంకాళి నగర్ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎల్లమ్మబండ చౌరస్తాలో ఎల్లమ్మబండ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుబ్బరాజు, సురభి రమేష్ రావు, గౌస్, చోటా కాజా, సలీం,రాములు గౌడ్, రాజు, జగదీష్, నాగభూషణం, పాండు గౌడ్, సమ్మాద్, ఖాజా, నాగేశ్వర్ రావు, జీవన్ రెడ్డి, వెంకటేష్, మున్నీర్, రామ స్వామి, రవి, సాయి గౌడ్, ధనలక్ష్మి, లక్ష్మి, గణిత తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ నగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు....

**- నివాళులర్పించిన కాంగ్రెస్ నేత కూన సత్యం గౌడ్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు హైదర్ నగర్ లో సోమవారం ఘనంగా జరిగాయి. హైదర్ నగర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్ పూలమాలలు వేసి అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నవీన్ గౌడ్, మారుతి కుమార్, చారి సాద బాలయ్య, మహేష్ గౌడ్, శ్రీను సాదా నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్అంబేద్కర్... వడ్డేపల్లి రాజేశ్వరరావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక గొప్ప న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. డాక్టర్ బాబసాహెబ్ అంబేద్కర్ 134'వ జయంతి సందర్భంగా సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని పార్టీ కార్యాలయంలో, దయార్ గూడ బస్తీ , కూకట్ పల్లీ ' వై ' జంక్షన్ , బాలానగర్ బస్ స్టాప్, సంజీవయ్య నగర్, ఫిరోజ్ గూడ, ఫతేనగర్ హరిజన బస్తీ, జింకలవాడ, మూసాపేట్ గుడ్స్ షెడ్ రోడ్, అమర్ జ్యోతి అసోసియేషన్, మూసాపేట్ చిత్తారమ్మ టెంపుల్ , కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేస్ , కెపిహెచ్బి టెంపుల్ బస్టాప్ వద్ద ఉన్న పలు అంబేద్కర్ విగ్రహాలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావుని ప్రతి వాడవాడనా ఆయా సంఘాల నేతలు ఘనంగా స్వాగతించి సన్మానించారు. అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక గొప్ప న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు,



మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించా రన్నారు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ చెప్పిన విలువైన సూక్తులను మన భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆచరిస్తూ దేశం ఒకటే దేశమంతా ఓకే రాజ్యాంగం అంటూ ఆర్టికల్ 370 ని రద్దు చేశారు, అదేవిధంగా మహిళలకు పురుషులతో సమాన హక్కులు ఉండాలని ఎలాగైతే అంబేద్కర్ పోరాడారో వారిని ఆచరిస్తూ త్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేశారని తెలిపారు. అదేవిధంగా దేశంలో ఉన్న ప్రతి పౌరుడికి ఒకటే చట్టం



, ఒకటే న్యాయం ఒకే రాజ్యాంగం ఉండాలంటు పౌరసత్వ బిల్ ఎన్.ఆర్.సి ప్రవేశపెట్టారు. దేశ అభివృద్ధి కోసం ప్రతి విషయంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ దళితుల యొక్క అభివృద్ధికి మోడీ పాటుపడుతున్నారని రాజేశ్వర్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు దళిత సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.







## బేగంపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

### - నివాళులర్పించిన జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో భాగంగా అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బేగంపేట్ లో గల అంబేద్కర్ విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ బేగంపేట్ అధ్యక్షుడు పోతుల మోహన్ , నర్సింగ్ రావు , రవీంద్ర ,శివకుమార్ , జనసేన నాయకులు కొల్లా శంకర్ కలిగినీడి ప్రసాద్ ,అడబాల షణ్ముఖ, పులగం సుబ్బు పాల్గొన్నారు.

## ప్యారా నగర్ నల్లవల్లి డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు



రిలే నిరాహార దీక్షలో గుమ్మడిదల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులుగుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్-నల్లవల్లి ప్రాంతాల్లో ప్రతిపాదిత డంప్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారంతో 69వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ దీక్షలలో పాల్గొంటూ తమ నిరసనను తెలిపుతున్నారు. నిరసన కార్యక్రమంలోచిమ్ముల గోవర్ధన్ రెడ్డి,కుమార్ గౌడ్, నరసింహారెడ్డి నాగేందర్ గౌడ్, భాస్కర్ రెడ్డి మద్ది బాల్రెడ్డి, లక్ష్మీనారాయణ బిక్షపతి రెడ్డి, మోహన్ రెడ్డి, కుమ్మరి వెంకటేష్ సూర్యనారాయణ, ఆంజనేయులు, భాస్కర్ గౌడ్, తుడుము రవి నిరుడి రమేష్, పోతరాజు సత్యనారాయణ,మండల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## మైత్రి కన్సల్టేషన్ ఆద్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### - రెండువేల మందికి మజ్జిగ పంపిణీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఉషాముళ్ళ పూడి కమాన్, అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద మైత్రి కన్సల్టేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్135వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మైత్రి కన్సల్టేషన్ ఆద్వర్యంలో రెండు వేల మందికి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దళిత సంఘం నాయకుడు గుర్రం రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల తోపాటు అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లను కల్పించాలని సూచించడం ఆయన ముందు చూపుకు నిదర్శనం అని అన్నారు. దళిత రత్న పి.ఎల్ ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగను పంపిణీ చేసిన మైత్రి కన్సల్టేషన్ సభ్యులను అభినందించారు. సీనియర్ పాత్రికేయులు నజీర్ భాయ్, రాహుల్ ప్రదీప్, మహేష్ కుమార్, అర్జున్, సభ్యులు, కాలనీ వాసులు పెద్దఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.



## కూకట్పల్లిలో భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు...

### • ఘనమైన నివాళులర్పించిన ఎమ్మెల్యే కృష్ణారావు, బిజెపి నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు...







**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆధునిక భారతదేశం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆర్థికవేత్త,రాజకీయవేత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు కూకట్పల్లిలో ఘనంగా జరిగాయి. కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు బాలనగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్పల్లి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షా పుల్లర్స్ కాలనీలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, గిరిబాబు, ఆంజనేయులు, కృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత కి ఘన నివాళి....



రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి మరువలేనిది అంబేద్కర్ అభిమానులు కొనియాడారు.భారతదేశ ప్రజలకు తాడిత పీడిత వర్గాల ప్రజలకు అంటే ఎస్సీలకు ఎస్టీలకు బీసీలకు ముఖ్యంగా అన్ని వర్గాల మహిళలకు రాజ్యాంగంలో సమాన హక్కులు కల్పించిన సంగతి మన అందరికీ తెలిసిందే ఆయన జీవితాంతం స్వేచ్ఛ కోసం సమానత్వం కోసం అంటరానితనంపై అందరికీ సామాజిక న్యాయం కోసం ముఖ్యంగా ఈ మనువాదుల పుణ్యమా అని ఆనాడు ఆడు అడుగున అవమానాలు పడుతూ అంటరానితనమని కులరక్కసి పెనుభూతమై ఉన్న రోజుల్లో ఆ మహానుభావుడి దయవల్ల ఈరోజు మనమంతా స్వేచ్ఛ సమానత్వంగా కనీసం జీవించగలుగుచున్నాము. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతిని నగర వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లోని ఎంఏ నగర్ లోదళిత నేత బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండాను ఎగురవేసి సంతాపం తెలియజేశారు అనంతరం ఎంఏ నగర్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల స్థానిక నాయకులు హాజరై సంతాపం తెలియజేశారు. ఇందులో బిఆర్ఎస్ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రాజేష్ గౌడ్, నందు గౌడ్, రోజా, శ్రీధర్ ముదిరాజ్, బిక్షపతి, నరేష్ ,దయానంద్, తిరుపతి, గోపాల్ గౌడ్, నాని, దేవేందర్, డప్పు రాములు, రాంబాబు, చిన్న,సంతు, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి వై జంక్షన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు..

### • ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని వై జంక్షన్ వద్ద దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన నివాళి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత ఆచరణలో పెడితే, ప్రతి మానవుడు మహనీయుడిగా ఎదగవచ్చన్నారు. న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయవేత్త, సంఘ సంస్కర్తగా, భారత రాజ్యాంగ శిల్పిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్‌కు జయంతి సందర్భంగా మనం చేసే నివాళి అంటే ఆయన కలలను నెరవేర్చే సంకల్పం తీసుకోవడమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవరావు, కార్పొరేటర్ అభ్యర్థి విట్టల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఏఎంసీ సభ్యుడు ఫణీంద్ర కుమార్, రాజశేఖర్ రెడ్డి, అంబేద్కర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్... కార్పొరేటర్ రోజా దేవి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆధునిక భారతదేశం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆర్థికవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షా పుల్లర్స్ కాలనీలో గల అంబేద్కర్ విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసినటువంటి మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు రచించినటువంటి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 125 అడుగుల విగ్రహాన్ని స్థాపించి, అలాగే నూతనంగా నిర్మించినటువంటి రాష్ట్ర సచివాలయానికి వారి పేరు పెట్టడం వల్ల వారికి తగిన గౌరవం ఇచ్చారని కానీ ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం కనీసం ఆ విగ్రహానికి పూలమాల వేసిన పాపాన కూడా పోలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, గిరిబాబు, ఆంజనేయులు, కృష్ణ, ప్రవీణ్,సత్యనారాయణ, సోమయ్య, రామచందర్, మధు, కొండలరావు, వెంకన్న, రాజు,జగదీష్ గౌడ్, బాబు, వెంకన్న, రవీందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉద్యోగుల తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం



**తెలుగు వెలుగు(ఏ ర్గట్ల మండల.)** నిజామాబాద్ జిల్లాఏ ర్గట్ల మండలంలోని భట్టాపూర్ గ్రామంలో భారతరత్న రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను స్థానిక అంబేద్కర్ యువజన సంఘం గ్రామ యువకులు సోమవారం ఘనంగా నిర్వహించారు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉద్యోగులు వీధి నిర్వహణలో ఉండే అందుబాటులో లేకపోవడంతో వారి తల్లిదండ్రులను అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి మేమంటలను అందించి అభినందించారు ఈ సందర్భంగా యువజన సంఘ సభ్యులు అధ్యక్షులు కూతురు దిలీప్ ఉపాధ్యక్షుడు నరేష్ ప్రధాన కార్యదర్శి అజీమ్ గ్రామ యువకుడు దయానంద్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈరోజు భారతదేశంలో ప్రతి ఒక్కరికి రక్షణ కవచం లో మారిందని అంబేద్కర్ రాసిన రిజర్వేషన్ తో బిసి ఎస్సి ఎస్టి మైనారిటీలతోపాటు అన్ని వర్గాల వారు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించరని ఇదంతా అంబేద్కర్ పుణ్యమని వారు గుర్తుకు చేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు గద్దల గణేష్ శ్రీ వర్ధన్ జాకోబ్ సాయి పాల్గొన్నారు

# ఏర్గట్లలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**తెలుగు వెలుగు(ఏర్గట్ల మండల ):**ఏర్గట్ల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పూర్ణనందం,మాజీ ఎంపీపీ ఉపేందర్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల కోసం అన్ని రకాల హక్కులను కల్పించిన ఘనత అంబేద్కర్‌కు దక్కుతుందని, అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన నేతృత్వంలోని కమిటీ తీసుకున్న కీలక నిర్ణయాల వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, సచివాలయానికి బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే సాధ్యమైందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆలోచనల కోసం ఆయన ఆశయాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి...

- ముషీరాబాద్ మండల స్పెషల్ ఆర్ఐ మహేష్
- అంబేద్కర్ జయంతి రోజు కిమ్స్ హాస్పిటల్లో రక్తదానం



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ముషీరాబాద్ మండల స్పెషల్ ఆర్ఐ మహేష్ కిమ్స్ హాస్పిటల్ నందు రక్తదానం చేశారు. అవసరం ఉన్న వారి క్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాణాదానంతో సమానం అని, ఏమీ ఆశించకుండా చేసే ఈ చిన్న దానమే ఏటా లక్షలాది మందిని కాపాడుతోందన్నారు. రక్తదానం చేశాక సంతృప్తి కలుగుతుందని, పరోపకారం చేశామన్న భావన నెలకొంటుందన్నారు. లుకేమియాతో బాధపడుతున్న చిన్నారులు కావొచ్చు, ఆపరేషన్ ఎదుర్కొంటున్న ఓ తల్లి కావొచ్చు, ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కొట్టుమిట్టాడుతున్న ఓ వ్యక్తి కావొచ్చు, మీరు చేసే రక్తదానం వారికి రెండో జీవితాన్ని ప్రసాదిస్తుందన్నారు. అందుకే రక్తదానం ప్రాణ దానంతో సమానం అన్నారు. కాబట్టి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడ్డానికి ఉన్న ఏకైక మార్గం రక్తదానం ఒక్కటే అన్నారు. దేశంలో రక్తానికి డిమాండ్ నిత్యం ఉంటోందని, కొందరికి అత్యవసరం కూడా. అదే సమయంలో ఇప్పటికీ రక్తదానం పట్ల కొన్ని అనుమానాలతో కొందరు వెనకడుగు వేస్తున్నారు. కాబట్టి రక్తదానంపై నెలకొన్న అపోహలు వీడాలన్నారు.

# డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా గుమ్మడిదల ప్రజలకు రైతు జేఏసీ పిలుపు

**గుమ్మడిదల:** గుమ్మడిదల గ్రామ ప్రజలారా! తరలిరండి – మన ‘విష్యత్తును కాపాడుకుందాం! డంపింగ్ యార్డ్‌ను అడ్డుకుందాం!సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్ వద్ద ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌పై అధికారులు ప్రజాభిప్రాయాన్ని స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లవల్లి గ్రామానికి చెందిన 1,190 మంది గ్రామస్థులు శుక్రవారం తమ అభ్యంతరాన్ని వ్యక్తపరిచారు. ఈ నేపథ్యంలో, గుమ్మడిదల గ్రామ ప్రజలందరూ రేపు మంగళవారం రోజున వేల సంఖ్యలో తరలివచ్చి, రేపటి తరాల భద్రతను దృష్టిలో ఉంచుకొని, ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకించాల్సిందిగా గుమ్మడిదల మండల రైతు జేఏసీ పిలుపునిచ్చింది. “ఇది కేవలం ఈ రోజు సమస్య కాదు – మన బావి తరాల భవిష్యత్తుకు సంబంధించిన అంశం. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమ గొంతు వినిపించాలి” అని రైతు జేఏసీ పిలుపునిచ్చింది. రైతులు, మహిళలు యువకులు కార్మికులు వ్యాపార వాణిజ్య సంస్థలు కుల సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు, స్వచ్ఛందంగా భారీ స్థాయిలో ముందుకు వచ్చి తమ అభ్యర్థనను తెలియజేయాల్సిందిగా కోరారు.



# డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ జయంతి సందర్భంగా నివాళులు

- అర్పించిన వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా 122 వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి గారు డివిజన్ పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీ మరియు వెంకటేశ్వర నగర్ మరియు చిత్తారమ్మ టెంపుల్ ప్రగతి నగర్ గ్రౌండ్ లో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు భాషిపాక యాదగిరి గారు మాట్లాడుతూ మన భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి, స్వతంత్ర్య భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, దేశంలోనే ప్రముఖ న్యాయనిపుణుడిగా, ఆర్థికవేత్తగా, సంఘ సంస్కర్తగా అంబేద్కర్ ఎంతో ప్రసిద్ధిగాంచారని గుర్తుచేశారు. అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి అని, పేద, బడుగు బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేకచట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన మహనీయుని బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముకయ్య గారు. దొరపల్లి పరశురాములు గారు. కొమ్మగల మోజెస్ గారు.కచ్చి గళ్ళ రమేష్ గారు . భూషయ్య గారు.సంఘీ విజయ గారు. శ్రీనివాస్ చౌదరి గారు.నాగుల మల్లేష్ గారు . బాష్పాక.యాదగిరి గారుఎండి యూసుఫ్ గారు .చిలుక శాంతమ్మ గారు. శిరీష గారు , వినోద్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, దళిత నాయకులు, అంబెడ్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జడ్పిటిసి.జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సంతోష రాజు



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి ఏప్రిల్ :14:** బంట్వారంమండల కేంద్రంలోని సోమవారం రోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్,134వ జయంతి బంట్వారం గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు , బాబా సాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ,అనంతరం సాయంత్రం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జడ్పిటిసి .జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సంతోష రాజు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యములో అంబేద్కర్ సమస్యమెహర్లను అస్పృశ్యులుగా పరిగణించడం వలన అంబేద్కర్ చిన్నతం లోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడు. అతను వేరే పిల్లలతో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టేవారు. మిగతా కులం వాళ్ళకి భిన్నంగా అస్పృశ్యులు నీళ్ళు తాగాలంటే ప్యూన్ కార్మికుడు వచ్చి ఇచ్చేవాడు. అతను లేకపోతే పిల్లలు నీళ్ళు తాగే అవకాశం వుండేది కాదు. ఈ దుస్థితిని అంబేద్కర్ క్లుప్తంగా ప్యూన్ లేడు కనుక నీళ్ళు లేవు అని వివరించాడు. డబ్బులు చెల్లించే స్తోమత వున్నా సేవలు అందిచేవాళ్ళ ముందుకు రాకపోవడం వలన మంగలి మహార్లని, చాకలి వీరి బట్టలనూ ముట్టుకునేవారు కాదు అతని సోదరులే ఇంట్లో బట్టలు ఉతకడం, జుట్టు కత్తిరించుకోవడం చేసుకునేవారు. అంబేద్కర్ తొమ్మిది సంవత్సరాల వయసులో మాసూర్ నుండి గోరేగావ్ కి ప్రయాణం చేయడానికి ఎడ్లబండి వాళ్ళు ఎవ్వరూ అస్పృశ్యులని ముందుకురాకపోతే, మసూర్ స్టేషన్ మాస్టర్ సహాయంతో బండివాడికి రెండింతలు కిరాయి ఇచ్చి బండివాడు వెనుక నడువగా అంబేద్కర్ సోదరులే సొంతగా బండి నడుపుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో. బిజెపి మండల అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్ పోచారం యాదగిరి, మాజీ కురుమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరసింహులు, కాంగ్రెస్ పార్టీ అభిమానుడు సుధాకర్,మల్లేశం, రాజు, అశోక్,గణేష్,అరుణ్, వీరేశం, బాలరాజు, భరత్, మచ్చేందర్, హనుమంత్, నందం, అశోక్, బల్వంత్, మోషప్ప, ఆశప్ప, ప్రకాష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో బీరప్ప జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెల్లాపూర్ పట్టణం బీరప్ప జాతరలో పాల్గొని ఆ స్వామివారి ఆశీస్సులు అందుకున్న సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గారు మరియు బిజెపి నాయకులు కృష్ణమూర్తి గారు. రాఘవేందర్ రెడ్డి.ప్రవీణ్ యాదవ్ గారు లక్ష్మణ్ గౌడ్. రాములు యాదవ్. రాజేశ్వరి. శంకర్ చౌదరి. తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు





**గొల్లపల్లి ( తెలుగు వెలుగు):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ పిడి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తిరుమలాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో ఘన నివాళులు అర్పించారు ఆయన ఆశయాలను సాధిద్దాం భారత రాజ్యాంగం ద్వారా వెనుకబడిన తరగతులకు ఎన్నో లాభాలు చేకూర్చిన కోసం కీలకపాత్ర పోషించడం జరిగింది దేశంలోనే మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేయడం జరిగింది 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ కార్యక్రమం, అంబేద్కర్ సంఘం సభ్యులు ప్రజా ప్రతినిధులు అధికారులు కుల సంఘ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలలో సద్వినియోగం చేసుకోవాలి

**- లలిత హాస్పిటల్ ఎండి డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి**

**తెలుగు వెలుగు ఏప్రిల్ 14:** సోమవారం శంకర్ పల్లి పట్టణంలోని 11వ వార్డులో లలిత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని టెస్టులు ఉచితంగా చేయడంతో పాటు మెడిసిన్ కూడా ఉచితంగా ఇవ్వబడును అని అన్నారు, సుమారు 150 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మెడిసిన్ అందజేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ జి అనిత ఎం బి బి ఎస్, డి జి ఓ,భూపాల్ రెడ్డి, లలిత హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు





## సభ్యత్వ నమోదు కార్డులు అందజేసిన మనోజ్ రెడ్డి

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 2024-26 సభ్యత్వం నమోదు కార్డులను అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి అందజేశారు.సోమవారం అనపర్తి ఎస్ ఎన్ ఆర్ కళ్యాణ మండపంలో నియోజకవర్గ టిడిపి నేతలు, కార్యకర్తలు, తెలుగు మహిళలకు మనోజ్ రెడ్డి సభ్యత్వ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సూర్యకుమారి తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్‌కు ఎమ్మెల్యే, మనోజ్ రెడ్డి నివాళులు



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.సోమవారం అనపర్తి పాతపేట, ఎస్సీ హాస్టల్ ఏరియా, కెనాల్ రోడ్డులో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్,యువనేత మనోజ్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), సర్పంచులు గొల్లు హేమ తులసి, సత్తి దేవదాన రెడ్డి, గిరడా గంగాభవాని,ఓగిరెడ్డి రాధ,బాబూరావు,ఇంకా పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతదేశ భావితరాలకు ఒక శక్తి



**తెలుగు - వెలుగు, (తూ గో జిల్లా బ్యూరో అనపర్తి):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కేవలం బడుగు బలహీన వర్గాల వ్యక్తే కాదని, భారతదేశ భావి తరాలకు ఒక శక్తి అని అనపర్తి మాజీ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కొనియాడారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అనపర్తి పాత ఊరిలోని నల్ల కాలువ దగ్గర పాత పేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ దేశాలతో కొనియాడబడిన వ్యక్తి బి.ఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ ఆశయాలు భావి భారత తరాలకు మార్గదర్శకాలని పేర్కొన్నారు.అంబేద్కర్ భావం భావితరాలకు దిక్సూచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తిసూర్యనారాయణ రెడ్డి కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వారాకుమారి (అనపర్తి), జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి,కాశీ డేవిడ్ రాజు, బీసీ సెల్ అధ్యక్షులు కొండేటి భీమేష్,పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి ) (బిక్కవోలు మండల కన్వీనర్), సత్తి పోతారెడ్డి, వాసంశెట్టి కోటేశ్వరరావు , నందికొల్ల రవికుమార్, తిరగట్టి శివ ,కొమ్మరి అబ్రహం,సత్యనారాయణ రెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్‌సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు- వెలుగు,అనపర్తి :** ప్రజలంతా అగ్నిమాపక సిబ్బంది చెప్పిన సూచనలు పాటించి విలువైన ఆస్తులు, ప్రాణాలు కాపాడుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్స వాలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన బ్రోచర్ అగ్నిమాపక అధికారి జె శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమిల్లి విడుదల చేశారు.మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), మాజీ జెడ్పిటిసి కర్రి శేషారత్నం, సత్తి దేవదాన రెడ్డి, షేక్ దరియా, చింతా ప్రకాష్ రెడ్డి, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన గొప్ప మహనీయుడు

● మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస. ఉపేందర్



**హనుమకొండ, ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, అన్ని వర్గాలకు చెందిన గొప్ప మహనీయుడు అని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస. ఉపేందర్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం రాపాక పల్లి గ్రామంలో మాదిగ కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మైస ఉపేందర్ మాట్లాడుతూ.. పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, అని కొనియాడారు. భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కందుకూరి ప్రభాకర్, జయేందర్,శ్యామ్ కుమార్, సింగారపు రాజు,ఇమ్మడి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం కోసం.. డా. బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి

● డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు ● డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న బైరి రవికృష్ణ గౌడ్




**హనుమకొండ, ఏప్రిల్ 14:**మనుషుల్ని మనుషులుగా చూడని ఈ దేశంలో మనుషులంతా సమానమేనని, తాను రచించిన రాజ్యాంగం ద్వారా నిరూపించిన మహోన్నతమైన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆయన హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి కృష్ణ గౌడ్ మాట్లాడారు. సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ఎన్నో అవమానాలు, కుల వివక్షతను ఎదుర్కొని దేశంలో ఎన్నో సంఘసంస్కరణలకు ఆద్యం పోసి వెలి వాడల నుంచి దేశానికే రాజ్యాంగాన్ని అందించిన గొప్ప దార్శనికుడు, బడుగు బలహీన వర్గాల బహుజన బాంధవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటితరం వారి స్ఫూర్తి, త్యాగాలను ఆదర్శంగా తీసుకుని..కుల వివక్షతకు..కుల నిర్మూలనకు..అగ్రవర్ణాల అణచివేతకు..వ్యతిరేకంగా ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఎత్తైన విగ్రహాలు నెలకొల్పి జయంతిలు, వర్ధంతి లు సందర్భంలో మాత్రమే అంబేద్కర్ ను గుర్తు చేసుకునే ఒరవడిని కాకుండా వారి స్ఫూర్తిని, చరిత్రను భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్ల యాదవ్, బచ్చు ఆనందం, భీమగాని యాదగిరి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభారాణి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కాసాగోని అశోక్, జనగాం శ్రీనివాస్, వల్లల జగన్, తంగళ్ల పెల్లి రమేష్, ప్రమోద, అరుణ, మానస తదితరులు పాల్గొన్నారు.

# కురవి శివారులో భారీగా గంజాయి పట్టివేత!

● 106 కేజీల గంజాయి స్వాధీనం,కారు 5 సెల్ ఫోన్లు సీజ్,నలుగురు వ్యక్తులు అరెస్ట్ ● మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన డిఎస్పి తిరుపతిరావు

**కురవి, ఏప్రిల్ 14 :** మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ సతీష్ ఎస్సారెస్పీ కాలువ పక్కన ఉన్న రోడ్డు పైనుండి ఒడిసా రిజిస్ట్రేషన్ తో వస్తున్న కారును అనుమానంతో ఆపి ఆ కారును పూర్తిగా చెక్ చేయడంతో మూడు బస్తాలలో ఎండుగంజాయి కనిపించడం జరిగింది. దాని బరువు 106 కేజిలు కాగా, విలువ సుమారు రూ.56లక్షలు. ఒడిషా నుంచి విశాఖపట్నం, ఖమ్మం మీదుగా కురవికి వచ్చి, కురవి నుండి మరిపెడ మీదుగా హైదరాబాద్ వెల్లెందుకు గంజాయి రవాణా రూట్ మ్యాప్ స్కెచ్ వేసుకోవడం జరిగింది.కురవిలో పట్టుబడిన కారులో ప్రయాణం చేస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్, వారిలో ముగ్గురు ఒడిషా కు చెందిన వారు కాగా, ఒకరు మరిపెడ మండలం తండదర్మారం వాసి. అరెస్టు అయిన నలుగురిని రిమాండ్ కు తరలించామని డిఎస్పీ తెలిపారు. అదేవిధంగా అత్యంత చాకచక్యంగా రూ.56లక్షల విలువైన గంజాయిని పట్టుకున్న కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్ ను, సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, డిఎస్పి తిరుపతిరావు ప్రత్యేకంగా వారిని అభినందించారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన గొప్ప మహనీయుడు



**హనుమకొండ, ఏప్రిల్ 14:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, అన్ని వర్గాలకు చెందిన గొప్ప మహనీయుడు అని మాదిగ మహా జనుల వేదిక కన్వీనర్ గబ్బెట శ్రీనివాస్ అన్నారు. సోమవారం మహా జనుల వేదిక కన్వీనర్ గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు కాజీపేట చౌరస్తాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గబ్బెట శ్రీనివాస్ మాట్లాడుతూ..సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి, త్యాగం చిరస్మరణీయమైనవని, డాక్టర్ అంబేద్కర్ విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక సమానత్వం కోసం నిరంతరంగా పోరాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి భారతదేశ సామాజిక నిర్మాణంలో మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా, ఆయన చెప్పిన కొన్ని ప్రేరణాత్మక మాటలను స్మరించుకుందాం:?“ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు.”?“నేను, నా దేశం ఈ రెండింటిలో నా దేశమే అత్యంత ముఖ్యమైనది.”?“జీవించేందుకు మనిషి తినాలి.. సమాజ సంక్షేమం కోసం జీవించాలి.”?ఈ జయంతి సందర్భంగా, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించి, సమాజంలో సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం స్వీట్ పంపిణీ చేశారు. మాదిగ మహా జనుల వేదిక నాయకులు బొల్లె కుమార్ కుమ్మరి కోటి లింగం, మాచర్ల ప్రభాకర్, మేకల రవి, గాదెపాక రమేష్, ఇమ్మడి రాజు, కొడవటి రవి, గబ్బెట ఎల్లేష్, బరిగెల వినయ్, బస్కే రాజేందర్, బొడ్డు సదానందం, బొడ్డు దేవయ్య,సిరిపాక కుమార్, గద్దం అశోక్, కుమ్మరి సాంబయ్య, గాదెపాక రాజు, ఈశ్వర్, రామంచ సారంగపాణి, గద్దం నరహరి, గాలి శ్రీనివాస్, తుమ్మల శంకర్, కాలేశ్వరం శ్రీకాంత్, గబ్బెట కరుణ్ (సిద్దు), కందుకూరి విజయ్, కాలేశ్వరం వంశీనాథ్, సుధాకర్ మాచర్ల, బొల్లె శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్,సారయ్య, శనిగారపు అనుదీప్, శశి, జోసెఫ్ ,ఇంద ప్రవీణ్ పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం కోసం ఎనలేని కృషి

● పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపల్లి మల్లేశం గౌడ్





**పరకాల, ఏప్రిల్ 14:** అన్ని వర్గాలను ఒక తాటిపైకి తీసుకువచ్చి, అందరికీ సమాన అవకాశాలు కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ అన్నారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ సేవా సమితి పరకాల మండల అధ్యక్షుడు గోవిందు సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పులిహోర ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో మంగళపల్లి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాల వేసి కేక్ కట్ చేశారు. పరకాల పట్టణంలోని ఒకటో వార్డులో మడికొండ బ్రదర్స్ ఏర్పాటు చేసినటు వంటి అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ కి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సామాన్యులకి కేవలం ఓటు హక్కు కల్పించడమే కాకుండా కుల మత వర్గాలకు అతీతంగా బడుగు బలహీనర్గాలకు చెందినా పేద సామాన్య ప్రజలను నాయకులుగా ఏర్పడడానికి హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ అంబేద్కర్ కు దక్కుతుందని కొనియాడారు. కుల వృత్తులకి తోడ్పడుతూ, అన్ని కులాలకు చెందినా సామాన్య ప్రజలు సాంకేతిక, పరిజ్ఞాన, వ్యాపార, రాజకీయ రంగాలలో సమానులు అని అందరికీ సమాన హక్కులు కలిపించన దైవ సామానులు మన అంబేద్కర్ అని అన్నారు. సమానత్వం, స్వతంత్రం బహుజన రాజ్యం కోసం పోరాడిన మహనీయుడు అని అన్నారు. అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 నాడు స్వర్గస్తులైన కూడా.., నేటికీ రానున్న తరాలకి తన ఆలోచన విధానాలు మన అందరిపైనా ప్రభావితం చేస్తూనే ఉంటాయని మల్లేశం గౌడ్ అన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళులు

● అర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్




**కురవి, ఏప్రిల్ 14:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కురవి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన డోర్నకల్ ఎమ్మెల్యే డా రామచంద్రనాయక్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ.యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ గారు ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు,యువకుల ప్రజా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం






## రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...

**బెజ్జంకి,ఏప్రిల్14:** బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం బ్రహ్మోత్స వాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన రథోత్సవంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు ఆశీర్వచనాలు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ రథోత్సవంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ జెల్ల ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు లింగాల శ్రీనివాస్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, భైర సంతోష్, బండిపల్లి రాజు, కుమార్, కొంకటి రాములు, శరత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## దారుల్ ఖైర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం...





**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 14:** మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ దారుల్ ఖైర్ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని మతీన్ అండ్ ఫ్రెండ్స్ అధ్యక్షుడు తాడ వీరారెడ్డి, హరి కుమార్ అన్నారు. నగరంలోని సోమవారం అంగడి ప్రాంతంలో దారులు ఖైర్ ఆధ్వర్యంలో వేస వికాలం దృష్ట్యా బాటసారులకు వ్యాపారులకు, కొనుగోలుదారుల సౌకర్యార్థం, వివిధ గ్రామాల నుంచి కరీంనగర్ కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చల్లని మినరల్ వాటర్ కూల్ క్యాన్లను ఏర్పాటు చేశారు. ఇది నిరంతరంగా వేసవికాలం ముగిసే వరకు నిర్వహిస్తామని నిర్వాహకులు డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. ఈసందర్భంగా వీరారెడ్డి, హరి కుమార్ లు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కోసం అనునిత్యం పరితపిస్తూ హిందూ ముస్లిం భాయి భాయి అనే నినా దంతో దారులు ఖైర్ స్వచ్ఛంద సేవా సంస్థ సామాజిక కార్యక్రమాలు నిర్వహి స్తోందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మతిన్, దారుల్ ఖైర్ సభ్యులు అహ్మద్ అల్ జైదీ, నజీబ్ అహ్మద్, అబ్దుల్ వసీ, మహమ్మద్ ఉస్మాన్, అజీమ్ ఖాన్, అబ్దుల్ అజీజ్, జమాలొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్ర పటానికి ఘన నివాళు లర్పించిన తొర్రూర్ డిఎం, ఆర్టీసీ బృందం

**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 14:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని టి జి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ ఆవరణలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు తోరూర్ బస్ డిపో మేనేజర్ పద్మావతి వారితోపాటు ఆర్టీసీ బృందం కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాలకు చెందిన గొప్ప మహనీయుడు అని టిజిఎస్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ పద్మావతి పేర్కొన్నారు.



# అంబేద్కర్‌కు భారతరత్న ప్రకటించి గౌరవించింది బిజెపి...

● అంబేద్కర్ జయంతి ని నేషనల్ హాలిడే గా ప్రకటించింది బిజెపియే.. ● అంబేద్కర్ ఆశయాలు , ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి పనిచేస్తుంది.. ● అంబేద్కర్ పై కాంగ్రెస్ ది కపట ప్రేమ ... ● ఎన్నికల్లో అంబేద్కర్ ను ఓడించిన చరిత్ర... ● రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ కే ఉంది.. ● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



**హుజురాబాద్,ఏప్రిల్14 :** భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని, అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించుకున్న చరిత్ర బీజేపీకే ఉందని , అంబేద్కర్ జయంతిని నేషనల్ హాలిడే గా ప్రకటించింది కూడా బిజెపి యేనని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో సోమవారం రోజున అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. అంబేద్కర్ పై కాంగ్రెస్ కు ఉన్న మనస్తత్వం కారణంగా భారతరత్న ఇవ్వలేదని, పాత పార్లమెంట్ హాల్లో కనీసం అంబేద్కర్ ఫోటోను పెట్టలేక పోయిందన్నారు. కానీ బిజెపి అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించుకుందని, పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆయనకు తగిన గౌరవాన్ని ఇచ్చిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్కే ఉందని, రాజ్యాంగాన్ని కాలరాసి దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిన చరిత్ర కాంగ్రెస్ కే ఉందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ విభజన ఎజెండాకు వ్యతిరేకంగా దేశాన్ని రక్షించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు.బిజెపి ఎప్పుడు అంబేద్కర్ అడుగజాడల్లోనే నడుస్తుందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా సామాజిక న్యాయం కోసం కృషి చేసేందుకు, శాశ్వత స్ఫూర్తిని రగిలించేందుకు అంబేద్కర్ జీవితానికి సంబంధించిన కీలక ప్రదేశాలను బిజెపి మోడీ ప్రభుత్వం పంచ తీర్థంగా మార్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్,తూముల శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు,పట్టణ మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి,నల్ల సుమన్,కార్యక్రమ కోఆర్డినేటర్ ఆవుల సదయ్య,కొలిపాక వెంకటేష్,సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్,నరాల రాజశేఖర్,తిప్పబత్తిని రాజు,యాళ్ల సంజీవరెడ్డి,అంకటి వాసు,గంట సంపత్,బోరగాల సారయ్య,సబ్బని రమేష్ కొడిమ్యాల పవన్,గుర్రం సంతోష్,పుల్లూరి శ్రీకాంత్,బూత్ అధ్యక్షులు గుడిపాటి కొండల్ రెడ్డి,క్యాసవెంకటేష్, పల్లె వీరయ్య,హృతిక్,బొరగాల అజయ్,గరిగేశ్రీకృష్ణ చెత్తర్ సింగ్,రాపాక రాజు,తాళ్లపల్లి దేవేంద్ర కెక్కర్ల రేణుక,కుసుమ సమ్మయ్య,మొలుగూరి నగేష్,దోరి ఐలయ్య,తాళ్లపల్లి హరీష్,గంధం అనిల్,పర్థం శామ్,గంధం సంతోష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనందరి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్: ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు





**హనుమకొండ, ఏప్రిల్ 14 :** అణగారిన వర్గాల కోసం, సామాజిక సమానత్వం కోసం.. తన జీవితాన్ని ధార పోసిన మహనీయుడు మన అందరి స్ఫూర్తి దాత అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారంరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధి లోని నాయుడు పంపు జంక్షన్ నందు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పూలమాల వేసి మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు. దళితులందరూ మద్యం మాంసాలకు దూరంగా ఉండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దీక్షను తీసుకొని మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. అలాగే నాయుడు పంపు జంక్షన్ ను అంబేద్కర్ జంక్షన్ గా పేరు మార్చాలని ఇక్కడ భారీ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించాలని ఆయన తెలియజేశారు హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ లాగా మరో అంబేద్కర్ జంక్షన్ గా ఇక్కడ ఏర్పడాలని దీని విషయంలో కొండ సురేఖ మంత్రి తోటి, కలెక్టర్ తో మాట్లాడి అనుమతులు తీసుకుంటామని తెలియజేశారు వారికి మాదిగ సంక్షేమ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...



**కరీంనగర్,ఏప్రిల్14:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేందుకు దోహదపడిందని నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. నేడు వారి జయంతిని పురస్కరించుకొని. పట్టణంలోని కోర్టు చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహానికి చల్ల హరి శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ.. వారు రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేందుకు దోహదపడిందని,నేటి యువత వారు ఆశయాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భారత దేశం యువత మేధో శక్తి ద్వారా.. ప్రపంచంలోనే భారతదేశాన్ని ప్రథమ స్థానంలో ఉంటుందన్న వారి మాటలను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొ%శీ%సాల శ్రీనివాస్ బండారి వేణు నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి మైనార్టీ అధ్యక్షులు చౌకత్ అలీ నియోజవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ రవి నాయక్ సుడా మాజీ డైరెక్టర్ రవి వర్మ నగర విద్యార్థి అధ్యక్షులు బొంకూరు మోహన్ శాతవాహన యూనివర్సిటీ ఇన్చార్జి చుక్క శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ జల్లోజి శ్రీనివాస్ ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి డివిజన్ ఇన్చార్జిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మిడిదొడ్డి నవీన్ నర్సింగరావు నయీమ్ ధీరజ్ నిజాం నదీమ్ సుధీర్ కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్






**హనుమకొండ, ఏప్రిల్ 14 :** బడుగు బలహీన వర్గాల కోసం, సామాజిక సమానత్వం కోసం ఎనలేని కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారంరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వర్ధన్నపేట టౌన్ సెంటర్ గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజ్ పూలమాల వేసి మహనీయునికి ఘన నివాళు లు అర్పించారు. తొలుత వర్ధన్నపేట టౌన్ వివేకానంద విగ్రహం నుంచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు జై భీమ్ అని నినాదాలు చేస్తూ దళిత సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు. దళితులందరూ మద్యం మాంసాలకు దూరంగా ఉండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దీక్షను తీసుకొని మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబిజీపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...



**కరీంనగర్,ఏప్రిల్14:** అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ (ఏబిజీబీ) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున డాక్టర్. బి ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సామాజిక కార్యకర్త కల్లెపు పరుశురాం మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ 14న దేశ వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి నీ పండుగలా నిర్వహిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం రచించే సందర్భంలో అంబేద్కర్ ఎన్నో అవరోధాల ను ఎదుర్కొని గొప్పనైన రాజ్యాంగాన్ని దేశానికి అందించారని పేర్కొన్నారు. కులతత్వం, మత్తతత్వం, అంటరానితనం లేకుండా భారత్ ను వసుదైక కుటుంబంగా చూడాలనన్న అంబేద్కర్ కలలు సాకారం చేసే దశగా నేటి యువత కార్యాచరణ చేసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథి ఏపీజీపి స్వర్ణ జయంతి ఉత్సవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ను ప్రజా అవసరాలకు కాకుండా తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా పార్టీలు మార్పులు చేస్తూ సమాజాన్నివిచ్చిన్నంచేశాయన్నారు. ఇప్పుడిప్పుడే ఆ తప్పులను సరిచేస్తూ నేటి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించిందని, ఆ దిశలోనే సవరణలు చేపడుతూ, దేశాన్ని ప్రపంచంలో ముందు వరుసలో నిలిపే ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగం రచన సమయంలో రాజ్యంగా కమిటీ ఎదుర్కొన్న సవాళ్లపైన చర్చ జరుగాలని ,వాటిని నేటి తరం ముందు ఉంచాలని తెలిపారు. ఈ కారిక్రమంలో ఏ బి జి పి బాధ్యులు నాగమల్ల సురేష్, సురభి శ్రీధర్, చిరురాలా రామ్ మోహన్, రాపర్తి శ్రీనివాస్,దిడిగే సంతోష్,బొడ్ల శ్రీరాములు,గడప శ్యామ్,సాయి కృష్ణ రెడ్డి,వొల్లాలా చంద్రశేకర్, ప్రవీణ్, కొత్తకొండ ఓదెలు, జనార్దన్,సత్యనారాయణ, రాజేందర్,చింతల సంపత్, విష్ణు వర్ధన్, శివ ప్రసాద్, పొద్దుటూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...





**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 14:** మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ పడాల రాహుల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేసిన ఆల్ఫోర్స్ నరేందర్ తో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కోర్టు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు ఏర్పాటుచేసిన కేకును ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లతో కలిసి కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని నేడు దళిత బడుగు బలహీన వర్గాల వారు, అగ్ర కులాల పేదలు అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఒక పేదవాడు విద్యావంతుడు అయినాడంటే, ఒక సామాన్యుడు చట్ట సభలో అడుగు పెట్టినాడంటే అది అంబేద్కర్ ప్రవేశ పెట్టిన రాజ్యాంగం వల్లనే సాధ్యమైందని మరిచిపోవద్దు, అంబేద్కర్ దళితుడు కాదు, ఆయన అందరి వాడు, అంటరానితనాన్ని తుడిచిపెట్టిన పోరాట యోధుడు, బహుజనుల జీవితాలు వెలుగులు నింపుటకు వారు ఎగురవేసిన జెండా ఎప్పటికీ రెపరెపలాడుతూ ఉండే విధంగా ఆ మహనీయుని గొప్ప దానాన్ని, చరిత్రను ఖ్యాతిని కీర్తింపజేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ ఎస్ సి సెల్ చైర్మన్ కోర్వి అరుణ్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్న రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ యం. డి.తాజ్, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృపాసాగర్, ఏ.యం.సి చైర్మన్ పులి కృష్ణ, నాయకుల బోనాల శ్రీనివాస్, వంగల విద్యాసాగర్, ఖంరోద్దీన్, కల్వల రామ్ చందర్, జీ.డి.రమేష్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, సలీమొద్దీన్, రాజ్ కుమార్, ములకల కవిత, పొన్నం మధు, దండి రవీందర్, కీర్తి కుమార్, గంగుల దిలీప్, జ్యోతి, పద్మ, మాదాసు శ్రీనివాస్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన బోయినపల్లి ప్రవీణ్ రావు...



**కరీంనగర్,ఏప్రిల్14:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు.ముందు చూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యం అయిందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఆయన ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి పని పనిచేస్తూ ముందు కొనసాగుతుందన్నారు.

## బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**● టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగుల రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు**



**ఖమ్మం, ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, సామాజిక సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగుల రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం టీజీవో భవనం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించసారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడు సమాజంలో దళితులు, బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి, సమాజంలో వారికి సమాన అవకాశాలు కల్పించాలంటే తప్పనిసరిగా రిజర్వేషన్స్ కావాలని, వాటి ద్వారానే వారు అభ్యున్నతి సాధిస్తారని, అటు దేశ స్వతంత్రం కోసం ఉద్యమంలో పాల్గొంటూ తన జాతి కోసం నిరంతరం పోరాడిన నాయకుడు మన అంబేద్కర్ అన్నారు. వారి ఆశయాలను తప్పనిసరిగా టీజీవో సంఘం, జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అసమానతలు లేని సమాజం కోసం, ప్రతి ఒక్కరి హక్కుల కోసం పోరాడుతామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి కొనెదన శ్రీనివాసరావు (బుల్లెట్) జిల్లా జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్, టిజివో ట్రెజరర్ కొండపల్లి శేషప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, మహిళ కార్యదర్శి సుధారాణి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మన్యం రమేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ హరీష్, బాలాజీ, తాజుద్దీన్, తమ్మిశెట్టి శ్రీనివాస్ డాక్టర్ నాగేశ్వరరావు, మోదుగు వెంకట్, తెలంగాణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు సూరంపల్లి రాంబాబు, డాక్టర్ డి బంగారి, తెలంగాణ ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు సింహాచలం, ప్రమీలరాణి, నాగేశ్వరరావు జయప్రకాష్ రామయ్య నాగేందర్, తెలంగాణ గెజిటెడ్ గ్రంథా పాలకుల జిల్లా అధ్యక్షులు నక్క ప్రసాద్ బాబు, కార్యదర్శి ఫణికుమార్ పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**● అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్**



**మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డా.బాబా సాహెబ్ అంబే ద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్ గారు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యం నుండే కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవా దిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని,విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆద్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు.ఆర్.ఐ భాస్కర్, ఆర్.ఎస్.ఐ రాధా బాబు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి

**● డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్**



**సీరోల్, ఏప్రిల్ 14 :**భారత రాజ్యాంగ రూపశిల్పిగా బహుముఖ ప్రజ్ఞశాలిగా నిరాజనాలు అందుకుంటున్న మహనీయులు ఆయన మనకు అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూన్నాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సీరోల్ మండలం ఉప్పరిగూడెం గ్రామంలో అంబేద్కర్ సెంటర్ నందు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అనిడి బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాలం రవీందర్ రెడ్డి,అంబేద్కర్ సంఘ యువజన నాయకులు,ప్రజాప్రతినిధుల,మేధావులు,గ్రామస్తులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**● అక్రమ నిర్మాణాలకు అనుమితిచ్చిన మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి ● నాలుగేళ్లుగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోని జిల్లా అధికారులు ● విలేకరుల సమావేశంలో సేవా అధ్యక్ష కార్యదర్శులు కొణిదెన మురళి, బి లక్ష్మారెడ్డి ఆవేదన**

**ఖమ్మం, ఏప్రిల్ 14:** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసిన 55 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని కొందరు అక్రమ పద్ధతిలో నకిలీ పహాణి సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసినవారు, చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు 'స్మాల్ ఎంటిటైటెట్స్ వెల్ఫేర్ అసోసియేషన్' (సేవా) అధ్యక్ష, కార్యదర్శులు కొనిదెన మురళి, బి. లక్ష్మారెడ్డి లు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ సర్వేనెంబర్ 138 నుండి 145, 159, 160 లలో 55 ఎకరాల భూమిని టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ వారు 1987 సంవత్సరంలో అట్టి భూమిని కొనుగోలు చేసి, ప్లాట్లుగా విభజించి ఉద్యోగులకు ఇవ్వడం కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కాగా వీటిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు నకిలీ పహాణిలు సృష్టించి ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్టార్ సహకారంతో 2018-19 సంవత్సరంలో అక్రమ పద్ధతిలో డబుల్ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయడం, దానికి ఖమ్మం కార్పొరేషన్ అధికారులు కూడా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం పిఎమ్ఎల్ఏ - 2002 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'భూ భారతి' చట్టం వచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా జిల్లా అధికారులు విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. 1987లో ఇంటి నిర్మాణం కోసం భూమిని కొనుగోలు చేసుకున్న కొందరు చిరుద్యోగులు నేడు ఆ భూమిలో సొంత ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. పదవీ విరమణపొంది ఆర్థిక, శారీరక ఇబ్బందుల్లో ఉన్నారని, వారి పరిస్థితిని అర్థం చేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.






## నర్సంపేట ఆర్టీసీ డిపోలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ**

**నర్సంపేట, ఏప్రిల్ 14:** నర్సంపేట డిపో యందు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళి తెలియజేసిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అంటరానితనం , సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు,భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని దేశానికి వారందించిన కృషిని కొనియాడారు.ఉద్యోగుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సేఫ్టీవార్డెన్ బాబు, కార్గో ఎగ్జిక్యూటివ్ నరేందర్ సహకారం తో వేసవి కాలం డ్రైవర్లకు ఎండ దెబ్బ తగలకుండా వారికి టవల్స్ అందజేశారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి నర్సంపేట డిపో ఎస్సి ఎస్టీ కమిటీ సభ్యులు శంకరయ్య, పాలన్, కొమ్మాలు, కుమారస్వామి, మెంబర్లు శశిధర్, సాంబయ్య సూపర్వైజర్లు,డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, ఏప్రిల్ 14 :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సోమవారం రోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, ఓర్స్ తిరుపతి, కళ్లపెల్లి ప్రణయ్ దీప్, రవి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి

**గంగాధర, ఏప్రిల్ 14:** చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలకేంద్రంలో ఈ రోజు జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర చేసిన గౌరవ చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం.మల్యాల మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొని ఆ తరువాత అంబేద్కర్ విగ్రహనీకి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం మరియు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, గ్రామ అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# అంబేడ్కర్ ఆశయాలరకు తూట్లు!

అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. నిజంగానే మనం అంబేడ్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమనాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్చరించ కుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్ధరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబంధు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా.. ఓహో అంటూ కాలం గడుపు తున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు.



రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేడ్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేడ్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం. కులరహిత సమాజం సాధించగలం.

---

# రాజ్యాంగ రచనతో బృత్తర కార్యక్రమం

**● అంబేడ్కర్ పుస్తకాలు నేటికీ ప్రామాణికం**

**● ప్రధాని కాకుండా అడ్డుకున్నదెవరు?**

**న్యూఢిల్లీ,ఏప్రిల్14:** రాజ్యంగ పరిషత్తు సభ్యుడిగా, మంత్రివర్గ సభ్యుడిగా అంబేద్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమైనది. ఆయన రాజ్యంగ భారాన్నంతా ఒక్కడే తన భుజస్కంధాలపై మోసాడు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా అంబేద్కర్ విశేషంగా శ్రమించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. నాటి కేంద్రమంత్రి టి.టి కృష్ణమాచారి ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ 'రాజ్యాంగ రచనా సంఘంలో నియమితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో వుండి పోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుందనటంలో ఏలాంటి సందేహం లేదన్నాడు. కేంద్ర మంత్రిమండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశాడు. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుడుతూ అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రావిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్దా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశాడు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడిగా పేరొందారు. అంబేద్కర్ స్మృతికి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి ' భారతరత్న ' అవార్డును భారత ప్రభుత్వం ప్రకటించింది. ఇక లోతుల్లోకి వెళితే.. అంబేడ్కర్ ఎదుర్కొన్న వర్ణవివక్ష అంతాఇంతా కాదు. ఆయన జీవితమే అనుభవ పాఠంగా మారింది. స్వాతంత్ర్యానంతరం అంబేడ్కర్‌ను ప్రధానిని చేసివుంటే దేశ పరిస్థితి మరోటా ఉండేది. గాంధీ సైతం ఈ విషయంలో అంబేడ్కర్‌ను పక్కన పెట్టారనే చెప్పాలి. నెహ్రూ ప్రభావంతో ఆయన సుభాస్ చంద్రబోస్‌ను, స్వాతంత్ర్యానంతరం అంబేడ్కర్‌ను పక్కన పెట్టారు. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు. బాలగంగాధర్ తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండేవాడు కాదంటాడు. అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశాడు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో దీన్ని బట్టి తెలుసుకోవచ్చు. అయితే అంటరాని వారుగా చూడబడుతున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజ బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని అటువంటి వారిని ఇతర వర్ణాల వారందరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఇలా కుల, అంటరానితన సమస్యకు గాంధీ సామాజిక, సాంస్కృతిక పరిష్కారం చూపగా అంబేద్కర్ ఈ విషయంలో గాంధీతో విభేదించాడు. ఎందుకంటే దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో ఈనాడు చూస్తున్నాం. దీనిని ఆనాడే అంబేద్కర్ మహాశయుడు ఊహించి ఉంటాడు. అందుకే ఆనాడే గాందీతో అంబేద్కర్ విభేదించాడు. నిజానికి ఆనాడే గాంధీ చిత్తశుద్ధితో ప్రయత్నం చేసివుంటే ఇవాళ సమాజం ఇంకెంతో ముందుకు..అంటే అంబేద్కర్ ఆశించిన విధంగా పోయి వుండేది. గాంధీజీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచు కున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని ప్రకటించాడు. బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచానన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరిపోసింది. నిజానికి ఆయన అనుభవించిన కులవివక్ష కారణంగానే పట్టుదలతో సమాజంలో ముందుకు రాగలిగాడు. ఆయన అనుసరించిన లేదా ప్రవచించిన మార్గం సాకారం కావాలంటే దళితుల కు అధికారం దక్కాలి. వారు ధైర్యంగా పాలకులుగా నిలబడగలగాలి. అగ్రవర్ణాల పెత్తనంలో వారు మగ్గినంత కాలం ఈ దేశంలో కులవ్యవస్థ పోదు. కులరహిత సమాజం కోసం గట్టిగా పోరాడాలి. భారత సమాజంలో ఇంకా కులవ్యవస్థను ప్రోత్సహించే చర్యలకు మంగళం పాడాలి. అప్పుడే ఆర్థిక అసమానతలు లేని భారత్ ఉద్భవిస్తుంది. అదే అంబేద్కర్‌కు మనమిచ్చే నివాళి అవుతుంది.



# రామానుజుల దళిత జనోద్ధరణ





**● ఆళ్వారుల్లో వారికే పెద్దపీట**

**హైదరాబాద్,ఏప్రిల్14:** ఇటీవల హైదరాబాద్ ముచ్చింతల్‌లో సమతామూర్తి రామానుజల విగ్రహావిష్కరణతో ఆయన గొప్పతనమేంటో ప్రపంచానికి తెలిసే అవకాశం వచ్చింది. నిజానికి తమిళనాట అప్పట్లో కులాచారాలు బలంగా ఉండేవి. ఆ కాలంలోనే దళితజనోద్ధరణకు రామానుజులు విశేషంగా కృషి చేశారు. చాపకూడు సహా దళితులను ఆళ్వారులుగా స్వీకరించి వారికి మంత్రోపదేశం ఇచ్చారు. అలా చేరిన వారిలో అగ్రగణ్యులు దళితులే. ఇలా రామానుజా చార్యుల వారు ఆనాడే సంఘసంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడూ విభిన్నంగా ఆలోచించే ఆయన ఓ రకంగా సంస్కరణ వాది. ఆనాడే అస్పృశ్యతను వ్యతిరేకించారు. ఆయన నిర్మించిన ఆచార్య పరంపరలో దళితులుకూడా ఉన్నారు. చాపకూడు అంటే సహపంక్తి భోజనాన్ని ఆనాడే ఏర్పాటు చేసి ఆచరించి చూపారు. నేర్చుకోవాలన్న తపన ఉన్నవారు ఎవరైనా కులాలకు అతీతంగా ఆహ్వానించారు. అలా వచ్చిన వారు ఎందరో ఆయన శిష్యగణంగా ఉండిపోయారు. ఆకాలంలో ఆడవారికి, బ్రాహ్మణేతరులకి ఉపదేశం అనేదే లేదు. విలువైన మంత్రాలను ఇతరకుల ఉపదేశించకుండా ఉంటే, విలువైనవి మన వద్ద ఉండి కూడా నష్టం ఎందుకు పొందాలి అని రామానుజాచార్యుల వారు ఆనాడే ఆలోచన చేశారు. రుచి ఉన్న వారికి, మేము కూడా బాగుపడతాం, నాకూ తెల్సుకోవాలని ఉంది అనే వారందరికీ అందించాలి అని ఆచార్య పరంపర ఏర్పాటు చేసారు. అలా ఆయన సంస్కరణలకు శ్రీకరాం చుట్టారు. తనవరకు తీసుకుంటే సుమారు 40 సంవత్సరాలు దాటి, సన్యాసాశ్రమాన్ని స్వీకరించిన జ్ఞాని అయి ఉన్నప్పటికీ చరమ శ్లోకలో ఉన్న గంభీరమైన తాత్పర్యాన్ని తెలుసుకోవడానికి 300 మైళ్ల దూరంలో ఉన్న ఆచార్యుడి వద్దకి నడిచి 18 సార్లు వెళ్తే కానీ అవకాశం లభించలేదు. నాలాంటికే అంత కష్టంగా లభిస్తే సామాన్యులకు మంత్ర ఉపదేశం జరిగే ప్రశ్నే రాదు. అందుకే రామానుజాచార్యుల వారు ఇంత కష్టంగా ఉన్నా మనకే లభించకపోతే మనకు జరిగే నష్టం ఏంతో కదా అని ఆలోచన చేశారు. అట్లా అష్టాక్షరీ, ద్వయ మంత్రం, చరమ శ్లోకాన్ని ఒకేసారి ఉపదేశంగా అందేట్టు చేసారు. రామానుజులకు ముందు ఈ మూడు మంత్రాలు ఒకే సారి ఉపదేశం చేసేవారే కాదు. మంత్రం, మంత్రార్థం కూడా ఒకేసారి లభించేది కాదు. మరిలా అందరికీ చెబితే దాని విలువ పోదా అంటే, మనిషికి ఒకసారి అంటూ సంస్కారం ఏర్పడితే, లోన నిలిచి పోతుంది, క్రమేపి మనపై ప్రభావం చూపుతుంది. మానవ దేహం అనేది సులభంగా లభించలేదు. ఎన్నో జన్మల క్లేషాల తర్వాత వచ్చింది. ఈ మానవ శరీరం అనేది మెరుపు తీగ పాటి అంత కూడా లేదు అని చెబుతారు అళ్వార్లు. అందుకే సంస్కారం అంటూ ఎర్పడితే మానవ జన్మ కంటే క్రిందకి దిగజార కుండా ఉంటుంది. క్రమేపి బాగుపడే అవకాశం ఉందన్నది రామానుజాచార్యులవారు. ఆశించారు. అది మన పరంపర. రామానుజాచార్యుల నిర్హేతుక కృప వల్ల మనం ఈనాడు ఆ పరంపరని అనుభవిస్తున్నాం.

# వక్ఫ్ బోర్డ్ చట్టసవరణ అప్రజాస్వామికం

**● డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి కార్యక్రమంలో వెల్లడించిన జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ.**



**జవహర్ నగర్ ఏప్రిల్ 14:** డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ద్వారా రూపొందించిన భారత రాజ్యాంగాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చట్టసవరణల పేరుతో చట్టబద్ధ రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను కాలరాయడాన్ని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ తీవ్రంగా ఖండించారు. 2025, ఏప్రిల్-14, సోమవారం రోజున స్థానిక మేడ్చల్ మల్కాజిగిరి, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల దేవేందర్ నగర్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 134 జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కమిటీ సభ్యులు సైయద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆసంస్థ కార్యదర్శి టి.కాలేషా సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. గత 11 సంవత్సరాల బీజేపీ పాలనలో ముస్లింలు ఏం తినాలి, ఎలాంటి గుడ్డలు వేసుకోవాలి అనే అప్రకటిత విద్వేష, కక్ష్యాపూరితమైన విధానాలతో దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నేడు ఏకంగా ముస్లింల ఆర్థిక మూలాలు, వారి హక్కుల మీదనే చట్టబద్ధంగానే దాడులు చేయడానికి మరియు వక్ఫ్ బోర్డు ఆస్తులపై మనువాద మతతత్వ శక్తులకు బహిరంగ దాడులు చేయడానికి ఇచ్చిన ఇలాంటి చట్టబద్ధ లైసెన్స్ చర్యలు అప్రజాస్వామికం, అమానుషం అని కాలేషా పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ కన్న కలలకు పూర్తి విఘాతం కలిగించే చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. బోర్డు సభ్యుల్లోని కొంతమంది తమ అవినీతి చర్యలతో వక్ఫ్ బోర్డు ఆస్తులను కాజేస్తున్నారేనే పేరిట కేంద్రమే నేరుగా వక్ఫ్ బోర్డు ఆస్తులను తన ఆదీనంలో ఉంచుకొని, దానిపై అన్య మతస్థులకు చెందిన వారిని బోర్డు సభ్యులుగా కొనసాగించి, ఏవైనా సమస్యలు ఉంటే, ఒక జిల్లా కలెక్టర్ మాత్రమే పరిష్కరిస్తారని చెప్పడం కుట్రపూరితమైన చర్య తప్ప మరొకటి కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్య ముస్లిం పేద ప్రజలకు, మహిళలకు ఉపయోగపడేలా చట్ట సవరణ చేశామని నమ్మించేలా ఉన్న కట్టుకథలు, అబద్దాలు గొర్రె కసాయి వాడిని నమ్మినట్టుగా ఉన్నాయని ఎద్దేవ చేశారు. ఒక మతానికి చెందిన ఆస్తులపై, మరో మతానికి చెందిన వ్యక్తుల ప్రమేయం ఉండడం భారతదేశ సౌభ్రాతృత్వ, లౌకిక స్ఫూర్తిని దెబ్బతీయడమేనని అన్నారు. ఇప్పటికే రాష్ట్రాల హక్కులను కాలరాచిన కేంద్ర ప్రభుత్వం, కనీసం వక్ఫ్ బోర్డు పై కూడ రాష్ట్రాలకు ఎలాంటి సంభందం, హక్కులు లేకుండా చట్టం చేయడం వెనుక ముస్లిం ప్రజానీకాన్ని అన్నిరకాలుగా దెబ్బకొట్టి, బానిసలుగా మార్చాలన్న మతతత్వ పార్టీ బీజేపీ ప్రభుత్వ కుట్ర ఇంతటితో ఆగదని, అది క్రిష్టియన్, సిక్కు, జైన్ లాంటి ఇతర మైనారిటీ మతాలకు చెందిన ఆస్తులను కూడ కొల్లగొట్టి, ఒకేమతం, ఒకే జెండా, ఒకేదేశం అనే సంఘ్ పరివారులు ఆశించిన మనువాద రాజ్యాంగ విధానాన్ని అమలులో బాగంగా జరుగుతున్న కుట్ర అని అన్నారు. అందుకే డాక్టర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అన్నిమతాల స్వేచ్ఛ, స్వతంత్రాలను, సమానత్వాన్ని అందించిందని వెల్లడించారు. అది నేడు సవరణల పేరతో తీవ్ర ప్రమాదానికి గురౌతున్న నేపథ్యంలో రాజ్యాంగ పరిరక్షణకు మరో స్వతంత్ర పోరాటాన్ని సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం నేడు ప్రతి భారతీయ పౌరుడుపై ఉన్నదనే విషయాన్ని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి గుర్తుచేస్తున్నదని టి.కాలేషా పేర్కొన్నారు. ఈపై కార్యక్రమంలోఆమ్ ఆద్మీ పార్టీ వ్యవస్థాపక బాగస్వామ్య సభ్యులు మహ్మద్ మోహినుద్దీన్, ఇష్టూ షేక్ షావలి, ముస్లిం కమిటీ సభ్యులు మహ్మద్ వహీద్, షేక్ ముర్తుజా, అజ్మతుల్లా హైదర్, దౌలత్ బేగం, ఇస్రత్, నసీమ్ , ఖైకస అంజూమ్, మన్సూర్, ఫరీదా, ఖైరూన్, రుక్సాన, హసినా, సాజీద,, రజీయ బేగం తదితరులు హాజరయ్యారు.

# భారత దేశానికి గొప్పరాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్

**● అందరికీ సమాన హక్కుల, బాధ్యతలు అందించిన గొప్ప వ్యక్తి**

**● రాజ్యాంగ పరిరక్షణ కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం**

**● వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**





**హనుమకొండ, ఏప్రిల్ 14:** బడుగు బలహీన వర్గాల కోసం, సామాజిక సమానత్వం కోసం గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134వ జయంతి సందర్భంగా హనుమకొండలోని భారతరత్న డా.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డా.బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హానుమకొండ లోని డాక్టర్ అంబెద్కర్ విగ్రహానికి పులా మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వాడు కాదని అంబేద్కర్ అందరి వాడని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం దేశ ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగా ల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. సమసమాజ నిర్మాణం కోసం ప్రతిక్షణం తపించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని కొందరు చూస్తున్నారని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి తో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని తెలిపారు. ప్రపంచ మేధావిగా పేరుగాంచిన అంబేద్కర్ ను దూరం చేయాలని ఎన్ని కుట్రలు చేసినా అవి ఫలించవని అన్నారు. దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి అనాడు రాజ్యాంగాన్ని రాసింది అంబేద్కర్ అని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని గ్రామ గ్రామాన, ప్రతి ఇంటికి వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, మేయర్ గుండు సుధారాణి, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



**● స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ ● గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర**





**హనుమకొండ, ఏప్రిల్ 14 :** ఏఐసీసీ, పిసిసి ఆదేశాల మేరకు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో సోమవారం ఘనంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి, జిల్లా కోఆర్డినేటర్ లకావత్ దన్వంతి తో కలిసి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ జెండా చేత పట్టుకొని పాదయాత్ర నిర్వహించారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత రత్నా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన గొప్ప రాజ్యాంగం వల్లనే భారత దేశంలో నేటికి ప్రజాస్వామ్యం పదిలంగా ఉందన్నారు. డా.బి ఆర్ అంబెద్కర్ భారత దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అని పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయాల్లో అందరికీ సమాన అవకాశాలు అందించడానికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలియజేసారు. రాజ్యాంగ కల్పించిన రిజర్వేషన్లుతోనే నేను ఈ రోజు ఉపముఖ్యమంత్రి స్థాయికి ఎదగగలిగానని వెల్లడించారు. రిజర్వేషన్ల వల్లనే మనందరికి సమాన అవకాశాలు లభిస్తున్నాయన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులు మన అందరి ఆరాధ్యదైవం డా.బిఆర్ అంబెద్కర్ ని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ అంబేద్కర్ ని ప్రపంచ మేధావిగా గుర్తిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంబెద్కర్ ని ఆ స్థాయిలో గుర్తించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాదాన్ని, కుల వ్యవస్థను పాటిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నది కాబట్టే అంబెద్కర్ ని గొప్ప నాయకుడిగా చూడలేక పోతున్నారని అన్నారు. భారత దేశంలో రోజు రోజుకు దళితుల పైన, బడుగు బలహీన వర్గాలపైన, మహిళల పైన, మైనార్టీల పైన దాడులు పెరుగుతున్నాయని, గాంధీ ని, అంబెద్కర్ ని అవమానిస్తున్నారని, ఇది దేశానికి ఎంత మాత్రం మంచిది కాదని సూచించారు. అందుకే కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీ కారం చూట్టారని స్పష్టం చేశారు. ఆంగ్లేయులతో అహింసా పద్దతిలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయులు మహాత్మా గాంధీకి దేశంలో ఈ రోజు అవమానం జరుగుతుందని, ఇది చాల దుర్మర్గమైన చర్య అన్నారు. బాపు వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం ఫరడ విల్లుతుందని ప్రజలకు చెప్పేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అంబెద్కర్ పట్ల బీజేపీ ప్రభుత్వం అవమానించే విధంగా వ్యవహరిస్తోందన్నారు. శ్రీరాముడు అందరికీ దేవుడే కానీ దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన అంబెద్కర్ కూడా మాకు దేవుడని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళిత, పేద వర్గాల వ్యతిరేక ప్రభుత్వమని ఆరోపించారు. రాజ్యాంగంలోని రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. అంబెద్కర్ రచించిన రాజ్యాంగంపై దాడి జరుగుతుందని దీనికి వ్యతిరేకంగా మనమందరం కలసి కట్టుగా కేంద్ర ప్రభుత్వ విపరీత వైఖరిని తిప్పికొట్టాల్సిన అవసరం వుందని పేర్కొన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం ఒక పార్టీకో, ప్రాంతానికో సంబంధించింది కాదని ఇది బారత దేశ భవిష్యత్తుకు సంబంధించిన నినాదం అని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని, కాబాట్టే కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి చెప్పారు. బాపు,అంబెద్కర్ గౌరవాన్ని కాపడుకుండేకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ ఒక్కో సైనికులుగా ముందుకు రావాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





## ఉప ముఖ్యమంత్రిని కలసిన సీపీ..

**మంచిర్యాల:ఏప్రిల్ 14:** మంచిర్యాల జిల్లా, పట్టణంలో పలుశంకుస్థాపనలు, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానం లో ఏర్పాటు బహిరంగ సభలో పాల్గొనేందుకు మంచిర్యాల వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని కలెక్టరేట్ లోని హెలిపాడ్ వద్ద రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు.

## సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే





**ఇల్లంతకుంట:ఏప్రిల్ 14:** శ్రీ సీతారామచంద్రస్వామి వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం రామచంద్ర స్వామి వారి రథోత్సవంలో పెద్దపెల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయర మణా రావు పాల్గని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే విజయరమణా రావుకు ఘన స్వాగతం పలికారుఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ వినుపాల ప్రకాష్ రావు,పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రేగులాగూడెం గ్రామపంచాయతీలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**కాటారం :ఏప్రిల్ 14:** కాటారం మండలంలోని రేగుల గూడెం గ్రామపంచాయతీ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కార్యదర్శి కృష్ణవేణి కారోబార్ రవి ఈ జయంతి సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధాశక్తి కలిగిన వారు అని ఆయనను జ్ఞానం పుట్టినరోజుగా జరుపుకుంటారని వారు గుర్తు చేశారు ఆయన భారత రాజ్యాంగం రచించి అందులో అనేక హక్కులను అందరికీ సమానమైన వాటా కల్పించిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ లేకుంటే ఈరోజుల్లో పరిస్థితి ఎలా ఉండేదో అని వారు ఆ వేడుక ద్వారా తెలియజేశారు. కులమత బేద లేకుండా అందరికి ఓటు హక్కు కల్పించారు. గ్రామపంచాయతీ సిబ్బందులు తదితర వ్యక్తులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణా రావు

**సుల్తానాబాద్: ఏప్రిల్ 14:** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్, సుగ్లంపల్లి గ్రామంలో సింగల్ విండో వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, రైతులతో కలసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణా రావు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్,అబ్బాయి గౌడ్, చిలుక సతీష్, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# హిట్ యూనివర్స్‌లో హిట్ ద థర్డ్ కేస్

హిట్ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈసినిమా సిద్ధమవుతోంది. శ్రీనిధి శెట్టి కథానాయిక. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. వరుస హత్యలు.. అర్జున్ వాటిని ఎలా ఛేదించాడు అనే కోణంలో ఈ సినిమా సాగనుందనేది ప్రచార చిత్రాలు చూస్తే తెలుస్తోంది. అర్జున్ సర్కార్‌గా నాని సంభాషణలు, నటన విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయి. 'హిట్ 1, 2'తో పోలిస్తే ఇది చాలా వైల్డ్‌గా ఉన్నట్లు అర్థమవుతోంది. వేసవి కానుకగా మే 1న ఇది విడుదల కానుంది. ఇక ట్రైలర్ విడుదల కార్యక్రమం వైజాగ్‌లో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాని పాల్గొని అభిమానులతో ముచ్చటించారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వైజాగ్‌తో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడారు. ఈ ప్రాంతవాసులు తనని అల్లుడిగా చూస్తుంటారని చెప్పారు. అభిమానులను ఉద్దేశించి మీ ఎనర్జీ చూస్తుంటే సాయంత్రం వరకూ ఇక్కడే ఉండాలని ఉంది. 15 ఏళ్ల క్రితం నా పెళ్లికి ముందు ఒక అమ్మాయిని కలవడానికి వైజాగ్ వచ్చేవాడిని. ఆ తర్వాత ఆమెనే పెళ్లి చేసుకున్నా. గత 15 ఏళ్ల నుంచి మిమ్మల్ని కలవడానికి వస్తున్నా. అప్పుడు వచ్చింది ప్రేమ కోసమే.. ఇప్పుడు వస్తోంది ప్రేమ కోసమే. ఇక్కడి వారితో అంతటి అనుబంధం ఏర్పడింది. వేరే ఊర్లకు వెళ్తే అక్కడివారు నన్ను ఒక అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ వైజాగ్ వాళ్లు మాత్రం నన్ను అల్లుడిలాగే చూస్తారు. అది నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది. మేమంతా ఒక అద్భుతమైన చిత్రాన్ని అందించనున్నాం. ఇది కొత్త జానర్ సినిమా. మే 1న తేదీన మనం గెలుస్తాం. నాని యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వారంతా ఒకటో తేదీ థియేటర్లకు వచ్చేయండి. నాని లవ్ స్టోరీలు, ఫీల్‌గుడ్, ఫన్ చిత్రాలు చేయాలనుకునేవారు ఆరోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. నాని అన్నిరకాల చిత్రాల్లో యాక్ట్ చేయాలనుకునే వారు మా చిత్రాన్ని ఎంజాయ్ చేయండని సరదాగా అన్నారు.

# ఇప్పట్లో పెళ్లి ప్రస్తావన లేదు: తమన్నా



మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇటీవల పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోతున్న ఈ భామ ఐటమ్ సాంగ్స్ చేస్తూ అదరగొడుతుంది. అయితే తమన్నా కొద్ది రోజులుగా విజయ్ వర్మతో రిలేషన్‌లో ఉంది. కాని ఇటీవల అతనికి బ్రేకప్ చెప్పినట్లు- సమాచారం. విజయ్ వర్మతో డేటింగ్ వరకు ఓకే, పెళ్లికి సిద్ధంగా లేనని చెప్పడంతో అతనితో తమన్నా బ్రేకప్ చేసుకుందని వార్తలు వినిపించాయి. అయితే తమన్నా ఇప్పుడు ఓదెల2 చిత్ర ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ఇందులో శివశక్తి రోల్‌లో డిఫరెంట్ పాత్రలో కనిపించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పెళ్లిపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. మీరు పెళ్లెప్పుడు చేసుకోబోతున్నారని ఇంటర్వ్యూలో అడగ్గా.. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. తమన్నా సమాధానం విని అందరు ఆశ్చర్యపోతున్నారు. ఇక తమన్నా కొంతకాలంగా బాలీవుడ్ నటు-డు విజయ్ వర్మతో ప్రేమలో మునిగి తేలింది.. వీరిద్దరికీ బ్రేకప్ అయ్యిందంటూ వార్తలు హల్చల్ చేశాయి. దీనిపై ఇద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. ఇటీవల వేర్వేరుగా ఈ ఇద్దరు ఫంక్షన్స్ కి , పార్టీలకి హాజరవుతున్నారు. దీంతో వారిద్దరు విడిపోయారని భావిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సైతం ఇద్దరికీ బ్రేకప్ అయ్యిందనే వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. ఆఫర్లు లేకపోవడంతోనే చిన్న సినిమాల్లో నటిస్తున్నారా? అనే ప్రశ్నకు తమన్నా బదులిస్తూ.. తన దృష్టిలో చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదని.. కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా అవుతుందని.. లేకుంటే చిన్న సినిమా అవుతుందని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకూ సినిమాల్లో అమ్మాయిల్ని డాక్టర్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా డిఫరెంట్ రోల్స్‌లో చూశాం. కానీ శివశక్తి రోల్‌ను ఎవరూ స్క్రీన్‌పై చూపించలేదు. ఇది ఓ పెద్ద బాధ్యత. శివశక్తులు ఎలా ఉంటారో ప్రజలకు తెలియాలి. ఈ సినిమా చూస్తే అసలు ఎందుకు తీశామో వారికి అర్థమవుతుందని చెప్పారు.

# తల్లీ కుమారులుగా విజయశాంతి, కళ్యాణ్ రామ్




విజయశాంతి, నందమూరి కళ్యాణ్‌రామ్ తల్లీ కుమారులుగా నటించిన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఇది రానుంది. ఏప్రిల్ 18న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మీడియాతో ముచ్చటించారు. విజయశాంతితో ఫైట్స్ చేయించడాని ఎలా ఒప్పించారని అడగ్గా.. కథ వినగానే 'నేను రెడీ' అని చెప్పారు. తన పాత్రలో కొన్ని మార్పులు చెప్పారు. ఒక సన్నివేశంలో ఆమె బురదలో 2 గంటలు ఉండాలి. ఆ సీన్ తర్వాత ఆమెకు జ్వరం వచ్చింది. అయినా తర్వాత సన్నివేశంలో అలానే నటించారు. అమ్మ కోసం మనం ఎన్ని త్యాగాలు చేయొచ్చు అనేది చూపించాం. క్లైమాక్స్‌లో కన్నీళ్లు ఆగవు అంటే కథ విషాదాంతం అవుతుందని కాదు.. ఎమోషన్స్ అలా ఉంటాయి. మొదట మాస్ సినిమా చేయాలని అనుకున్నా. హీరో పాత్ర రాసుకున్న తర్వాత తల్లి పాత్ర రాశా. అమ్మ పుట్టినరోజు ఎంత ముఖ్యం అనే పాయింట్ తీసుకొని కథ రాసుకున్నాం. ఆ క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా ఉండాలని విజయశాంతిని తీసుకున్నాం. ఆవిడ కూడా సలహాలు ఇచ్చారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్, విజయశాంతి ఇద్దరూ సినిమాపై ప్రశంసలు కురిపించారు. వాళ్లు సినిమాను చూశారు. కనెక్ట్ అయ్యారు. ఈ సినిమాలో భావోద్వేగాలు హైలైట్. ఇది కామెడీ, యాక్షన్ సినిమా అని నేను చెప్పను. ఎమోషనల్ మూవీ. పాటలు కూడా ఎక్కువ ఉండవు. నిర్మాతలు కూడా చాలా సపోర్ట్ చేశారు. ఎక్కడా రాజీపడలేదు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి'లో ఆడియన్స్‌కు ఏం చూపించనున్నారు? తల్లీ కుమారులు ఎలా ఉండాలో చూపించాం. కొంత వయసు వచ్చాక అమ్మ తనకు సంబంధించిన విషయాలు మర్చిపోతుంది. ఆ విషయాలు మనం గుర్తుపెట్టుకోవడం ఎంత ముఖ్యమో చూపించాం. మన చిన్నప్పుడు అమ్మ మన పుట్టినరోజు సెలబ్రేట్ చేయించడం సెలబ్రేషన్.. మనం పెద్ద అయ్యాక అమ్మ పుట్టినరోజును సెలబ్రేట్ చేయడం ఎమోషన్. ఇందులో కల్యాణ్ రామ్, విజయశాంతి ఇద్దరూ పోటీపడి నటించారని వివరించారు.

# ప్రేతాత్మకు, పంచాక్షరీ మంత్రానికి మధ్య కథే ఓదెల-2

తమన్నా ప్రధాన పాత్రలో అశోక్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఓదెల 2'. ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. విజయవంతమైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు సీక్వెల్‌గా రానున్న చిత్రమే 'ఓదెల 2' ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సంపత్ నంది కథను అందించారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ప్రేతాత్మకు, పంచాక్షరీ మంత్రానికి మధ్య జరిగిన కథే ఈ సినిమా అని అన్నారు. మా నాయనమ్మ శివశక్తి. 98 ఏళ్లు జీవించారు. ఆవిడని దగ్గర నుంచి చూశాను. శివశక్తుల గురించి బాగా తెలుసుకొని ఈ కథను రాశాను. కాస్ట్యూమ్స్ కోసం చాలా పరిశోధించాం. తమన్నా ఈ సినిమాలో మేకప్ లేకుండా నటించారు. గ్రాఫిక్స్ హైలైట్ కానుంది. 'ఓదెల రైల్వేస్టేషన్' సమయంలో నేను దర్శకుడిగా బిజీగా ఉన్నాను. అందుకే ఆ సినిమాకు దర్శకత్వం వహించలేకపోయాను. అశోక్ నాకు స్నేహితుడే. ఇలాంటి కథ రాస్తానని నేను కూడా అనుకోలేదు. ఒకేసారి మూడు భాషల్లో విడుదల చేయాలని అనుకున్నాం. తెలుగులో సెన్సార్ అయిపోయింది. మిగతా భాషల్లో సెన్సార్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. దీన్ని రూపొందించడంలో నిర్మాత ఎక్కడా రాజీ పడలేదు. కాశీలో సినిమాను ప్రకటిద్దాం అని అడగ్గానే ఓకే అన్నారు. కుంభమేళాలో టీ-జర్ లాంచ్ చేద్దామంటే అంగీకరించారు. అన్నిటికీ చాలా సహకరించారు. సంకల్ప బలంతో మంచి సినిమాను తెరకెక్కించాము కాబట్టి లెక్కలు (బిజినెస్) అన్నీ కూడా సినిమాకు ముందే సెట్ అయ్యాయి. సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు తమన్నా (ఉపవాసం) ఎన్నో నియమాలు పాటించారు. చెప్పులు వేసుకోలేదు. మాంసాహారం తీసుకోలేదు. ఎండలో చెప్పులు లేకుండా నటించారు. సాయంత్రానికి కాళ్లు బొబ్బలు ఎక్కాయి. టీ-మ్‌లోని వారంతా కష్టపడ్డారు. అందరికంటే తమన్నా ఎక్కువ శ్రమించారు' అని చెప్పారు. ఇలాంటి సినిమాను రూపొందించాలంటే సవాళ్లు ఎదురవుతాయేమో అనుకున్నాను. షూటింగ్ మొత్తం ప్రశాంతంగా పూర్తయింది. కుంభమేళాలో ఈవెంట్ జరగడం కూడా దేవుడి దయగానే భావిస్తున్నాం. భవిష్యత్తులో శివుడిపై మరో సినిమా చేస్తాను. నేను నమ్మే సిద్ధాంతాలతో రూపొందిస్తాను' అని సంపత్ నంది తెలిపారు.




# కృత్రిమ మేధతో చక్రి స్వర రూపకల్పన

● మాస జాతరలో స్పెషల్ అట్రాక్షన్




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'తు మేరా లవర్'ను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన 'తు మేరా లవర్' గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీతో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో 'తు మేరా లవర్' గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇడియట్'లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ 'చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే' పాటకు ట్రిబ్యూట్ గా మలిచిన 'తు మేరా లవర్' అభిమానులకు విందు భోజనంలా ఉంది. దీనిని ఒక ప్రత్యేకమైన సంగీత నివాళిగా మార్చడానికి నిర్మాతలు కృత్రిమ మేధస్సుని ఉపయోగించి దివంగత సంగీత దర్శకుడు చక్రి స్వరాన్ని తిరిగి సృష్టించారు. రవితేజ శైలి ప్రత్యేక డ్యాన్స్ స్టెప్పులు, శ్రీలీల అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఈ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కుంటోంది. దర్శకుడు భాను భోగవరపు రవితేజ అభిమానులతో పాటు-, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా 'మాస్ జాతర'ను మలుస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విధు అయ్యన్న తన ప్రభావవంతమైన విజువల్స్ తో పాటకి తగ్గట్టుగా మాస్ వైబ్‌ను అద్భుతంగా చూపించారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు.